RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | బుధవారం, ఏప్రిల్ 15, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 13 | పేజీలు: 8 | వెల : రూ.1



**70 నియోజకవర్గాల్లో సమీకృత గురుకుల పాఠశాలలకు శ్రీకారం చుట్టాం: పొంగులేటి**

# ప్రతీ పౌరుడికీ ఏఐ లాంటి సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలి

### ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్ ఎకోసిస్టమ్ను ప్రోత్సహం

### తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభించిన సీఎం చంద్రబాబు

అమరావతి : అమరావతిలో తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ సహా, మేధా టవర్స్లోని 1 క్యూ క్వాంటం ఫెసిలిటీని ప్రారంభించారు. కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్, డీఎస్టీ సహా వేర్వేరు క్వాంటం కంపెనీల ప్రతినిధులు, ఐఐటీ ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు హాజరయ్యారు. చంద్రబాబు మాట్లాడుతూ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో క్వాంటం కంప్యూటర్లను నిర్మించాలని ఇచ్చిన సూచనలతో వీటి నిర్మాణం జరిగింది. దేశానికి, ప్రపంచానికి కావాల్సిన క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు కూడా ఇక్కడే తయారు చేసేలా కార్యాచరణ చేపట్టాం.పూర్తి స్వదేశీ టెక్నాలజీతో ఈ క్వాంటం సిస్టమ్ను నిర్మించి ప్రారంభించుకోవటం ఓ గొప్ప మైలు రాయి. వ్యూహాత్మక టెక్నాలజీల్లో భారత్ ఇక ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం లేదని భావిస్తున్నాను. దేశీయంగానే క్వాంటం ఉపకరణాలు తయారు చేయటం ఆత్మనిర్భర్ విధానంలో ముఖ్యమైన అంశమని అన్నారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ లో రూపొందించుకున్న 10 సూత్రాల్లో డీప్ టెక్ కూడా ఓ కీలకమైన అంశం. కృష్ణా నదీ తీరంలో ప్రజా రాజధాని అమరావతిని బ్లూ-గ్రీన్ సిటీగా కాలుష్యరహితంగా నెట్ జీరో కాన్సెప్టుతో నిర్మిస్తున్నాం. అమరావతిని శాశ్వత రాజధానిగా పార్లమెంటు కూడా చట్ట సవరణ చేసింది. తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను నిర్మించి అమరావతిని క్వాంటం వ్యాలీగా మారుస్తూ దేశ సామర్థ్యాన్ని పెంచుతున్నాం. తిరుపతిలో స్పేస్ సిటీ, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, గ్రీన్ హైడ్రోజన్, విశాఖలో మెడ్ టెక్, అనంతపురంలో సెమీ కండక్టర్ ఉత్పత్తి కేంద్రాలు అభివృద్ధి చేస్తున్నాం. డేటా సెంటర్ సహా, ఏఐ మౌలిక సదుపాయాలను కూడా త్వరలోనే ప్రారంభించబోతున్నాం. 15 బిలియన్ యూఎస్ డాలర్లతో గూగుల్ అతిపెద్ద పెట్టుబడిని ఏపీలో పెడుతోంది. ప్రతీ



పౌరుడికీ ఏఐ లాంటి సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలన్నదే మా లక్ష్యమని అన్నారు. డిసెంబరు నుంచి అమరావతిలో క్వాంటం వ్యాలీ కూడా ప్రారంభం అవుతుంది. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ తో పాటు ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ ను తీసుకురావాలని ఆలోచన చేస్తున్నాం. ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్ ఎకోసిస్టమ్ను ప్రోత్సహిస్తున్నాం. ఐఐటీ చెన్నై, ఐబీఎం సంస్థల భాగస్వామ్యంతో లక్షలాది మందిని క్వాంటం రంగంలో నిపుణులుగా తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రంలోని 45 లక్షల మందిని ఏఐ, క్వాంటం, సైబర్ డేటా సెక్యూరిటీలో నిపుణులుగా మారుస్తాం. సాంకేతికతను అనుసరించటం కాదు దానిని ఆవిష్కరించే స్థాయికి ఏపి ఎదిగేలా ప్రోత్సహిస్తున్నాం. కొత్త సంస్థలు, నైపుణ్యం, క్వాంటం మౌలిక సదుపాయాలతో భవిష్యత్తును నిర్మిస్తున్నాం. ఔషధాల ఆవిష్కరణ, వ్యవసాయ ఉత్పాదకత, రక్షణ పరిశోధన, లాజిస్టిక్స్ లాంటి రంగాల్లో వినూత్న ఆవిష్కరణలు వస్తాయని అన్నారు.



### టీడీపీ కేంద్ర కార్యాలయంలో

# మంత్రి నారా లోకేష్

### 88వ రోజు ప్రజాదర్బార్.. ప్రజల నుంచి వినతులు స్వీకరణ

### సమస్యలు పరిష్కరించి అండగా ఉంటామని భరోసా

మంగళగిరి: మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 88వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పార్టీ కార్యాలయానికి వచ్చిన సామాన్యులు, టీడీపీ కార్యకర్తలను మంత్రి ఆప్యాయంగా పలకలించారు. వివిధ సమస్యలపై వారి నుంచి వినతులు స్వీకరించారు. నంద్యాల జిల్లా జూపాడు మండలం 35 బొల్లవరం, తాటిపాడు, భాస్కరాపురం గ్రామాల పరిధిలోని సుమారు 72 ఎకరాలను నిషేధిత భూముల జాబితా 22(ఏ)1(సి)లో చేర్చారని, విచారించి ఆయా భూములను నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా భూములు వారసత్వంగా

(మిగతా 2వ పేజీలో)



# కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ

### ::: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 14 : వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించింది. హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై రాబోయే పోరాటాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.ఏప్రిల్ 20న జగిత్యాలలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అధినేత కేసీఆర్ హాజరుకానున్నారని కేటీఆర్ తెలిపారు. అనంతరం ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించబోతున్నట్టు వెల్లడించారు. మే, జూన్ నెలల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలపై తొలుత దృష్టి సారించబోతున్నట్లు స్పష్టం చేశారు.కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఏయే ప్రాంతాల్లో ఏయే హామీలు ఇచ్చారో, తిరిగి అదే ప్రాంతాల్లో సభలు పెట్టి ప్రజలకు వాస్తవాలను వివరిస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయాల కోసమే వాడుకుందని మండిపడ్డారు. అంబేద్కర్ పార్లమెంటుకు వెళ్లకుండా అడ్డుకోవడమే కాకుండా, ఆయనకు భారతరత్న ఇవ్వడంలోనూ, పార్లమెంటులో ఫొటో పెట్టడంలోనూ కాంగ్రెస్ నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించకుండా గేట్లు వేస్తే, తాము హెచ్చరించిన తర్వాతే గేట్లు తెరుచుకున్నాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీలు మోసపోయారని, వెయ్యికి పైగా గురుకులాల్లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ అరాచక పాలనపై బీఆర్ఎస్ గట్టిగా నిలదీస్తుందని అన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో నకిలీ సీఐఎస్ఎఫ్ అధికారి

### 67 మంది యువతులను మోసం చేసిన బాలకృష్ణ

విజయవాడ, ఏప్రిల్ 14 : సీఐఎస్ఎఫ్ అధికారిని అని చెప్పుకుంటూ.. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో తిరుగుతున్న ఓ వ్యక్తిని ఎట్టకేలకు పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేశారు. యువతులను టార్గెట్‌గా చేసుకున్న ఆ కేటుగాడు.. పెళ్లిళ్ల కోసం తాను సీఐఎస్ఎఫ్ అధికారిని అని అబద్ధాలు చెప్పుకుంటూ తిరుగుతున్నాడు. ఈ క్రమంలోనే ఏకంగా సీఐఎస్ఎఫ్ అధికారుల యూనిఫాం వేసుకోవడంతో ఎవరికీ అనుమానం రాలేదు. కానీ అతడ్ని పట్టుకుని ప్రశ్నించగా అడ్డంగా దొరికిపోయాడు.ఒకప్పుడు దొంగలు, మోసగాళ్లు అంటే ఎవరికీ కనిపించకుండా.. గుట్టుగా దోచుకుని వెళ్లిపోయేవారు. కానీ ఇప్పుడంతా వైట్ కాలర్ నేరాలు ఎక్కువై పోయాయి. అందరిలో కలిసిపోయి.. ఎవరికీ తెలియకుండా మోసం చేసి.. పారిపోతున్నారు. కొందరు డబ్బు కోసం చేస్తే.. మరికొందరు ఇంకొన్ని అవసరాల కోసం ఇలా మోసాలు చేస్తున్నారు. అయితే చేసిన మోసం ఎప్పటికైనా దొరికిపోవడం ఖాయం కాబట్టి.. ఎప్పుడో ఒకప్పుడు పోలీసులకు దొరికిపోయి.. కటకటాల పాలవుతున్నారు. తాజాగా శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్



ఎయిర్‌పోర్టులో.. సీఐఎస్ఎఫ్ ఆఫీసర్ వేషంలో తిరుగుతున్న కేటుగాడిని శంషాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన బాలకృష్ణ అనే వ్యక్తి.. తాను ఒక సీఐఎస్ఎఫ్ అధికారిని అంటూ శంషాబాద్ ఎయిర్‌పోర్టులో దర్జాగా

(మిగతా 2వ పేజీలో)

# భగ్గుమన్న సూరీడు..

### పలు జిల్లాల్లో 43 డిగ్రీలు దాటిన ఎండలు

**ఉగ్రరూపం దాల్చిన ఎండలు.. రానున్న 5 రోజులు కీలకం**

**నల్గొండ జిల్లాలో అత్యధికంగా 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు**

**పలు జిల్లాల్లో 42 డిగ్రీలు దాటిన పగటి ఉష్ణోగ్రతలు**

**రానున్న ఐదు రోజుల్లో 45 డిగ్రీలు దాటే అవకాశం**

**వాతావరణ శాఖ నుంచి ప్రజలకు హెచ్చరిక**

హైదరాబాద్, ఏప్రిల్ 14 : తెలంగాణలో భానుడు ఉగ్రరూపం ప్రదర్శిస్తున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండిపోతుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఏప్రిల్ మధ్యలోనే ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. మంగళవారం నాటి వాతావరణ శాఖ నివేదికల ప్రకారం నల్గొండ జిల్లా అడవి దేవులపల్లి మండలంలో అత్యధికంగా 43.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. జగిత్యాల జిల్లా కోరుట్లలో 43.4 డిగ్రీలు, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో 43.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఆదిలాబాద్‌లో 43.2 డిగ్రీలు నమోదు కాగా, సిద్దిపేట, కామారెడ్డి, కరీంనగర్, మంచిర్యాల, సిరిసిల్ల, సంగారెడ్డి



జిల్లాల్లో కూడా పగటి ఉష్ణోగ్రతలు 42.8 డిగ్రీలకు పైగా ఉన్నాయి. ఉదయం 8 గంటల నుంచే ఎండ తీవ్రత ప్రారంభమై మధ్యాహ్నానికి గరిష్ఠ స్థాయికి చేరుకుంటోంది.

తీవ్రమైన ఎండలకు తోడు ఉక్కపోత కూడా అధికంగా ఉండటంతో జనం ఇళ్లకే పరిమితమవుతున్నారు. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. రానున్న ఐదు రోజుల పాటు ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును కూడా దాటవచ్చని అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.



# బిహార్ సీఎంగా బీజేపీనేత

### ఎవరీ సామ్రాట్ చౌదరి?

బిహార్ సీఎం పదవికి నితీష్ కుమార్ రాజీనామా చేయడంతో ఆయన వారసుడిగా బిజేపీ నేత పగ్గాలు చేపట్టబోతున్నారు. బిహార్‌లో మొదటిసారి బీజేపీ నేత ముఖ్యమంత్రి కాబోతున్నారు. నితీష్ కుమార్ రాజ్యసభకు నామినేట్ కావడంతో.. సీఎంగా ప్రస్తుత డిప్యూటీ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరిని ఎన్నుకున్నారు. గతేడాది జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి భారీ మెజార్టీతో విజయం సాధించింది. నితీష్ పదోసారి సీఎం అయినా.. కేవలం ఆరు నెలల్లోపే పదవి నుంచి దిగిపోవడం గమనార్హం.బిహార్ నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నేత సామ్రాట్ చౌదరి పేరును ఖరారు చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుత డిప్యూటీ సీఎంగా ఉన్న ఆయన పేరును బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో నిర్ణయించినట్టు సమాచారం. దీంతో ఎన్డీయేలోని మిత్రపక్షాల అధినేతలు సామాజిక మాధ్యమాల్లో ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కాసేపట్లో దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంది. బిహార్ ముఖ్యమంత్రిగా ఆయన బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రస్తుత జేడీయూ అధినేత, సీఎం నితీష్ కుమార్ తన పదవికి మంగళవారం రాజీనామా చేసిన విషయం తెలిసిందే. రాజ్యసభకు నామినేట్ కావడంతో ఆయన సీఎం పదవి నుంచి తప్పుకున్నారు. దీంతో బిహార్‌లో తొలిసారి బీజేపీ నేత సీఎం అయ్యే అవకాశం దక్కింది. గతేడాది జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ కుమార్ సారథ్యంలోని ఎన్డీయే భారీ విజయం సాధించింది. దీంతో బిహార్ ముఖ్యమంత్రిగా నితీష్ పదోసారి ప్రమాణస్వీకారం చేశారు. కానీ, అనూహ్యంగా ఆయన

(మిగతా 2వ పేజీలో)

# రేపు ఢిల్లీకి వెళుతున్న రేవంత్‌రెడ్డి

### నియోజకవర్గాల పునర్విభజనపై
### ఇండియా కూటమి నేతలతో చర్చించనున్న రేవంత్
### జీఎస్‌డీపీ ఆధారంగా కూడా పునర్విభజన జరగాలంటున్న రేవంత్
### ఢిల్లీ వేదికగా ఉమ్మడి కార్యాచరణ రూపొందించే అవకాశం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు సాయంత్రం దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ పర్యటన జాతీయ రాజకీయాల్లో, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల దృష్ట్యా అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే పునర్విభజన ప్రక్రియలో కేవలం జనాభాను ప్రాతిపదికగా తీసుకుంటే తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాకు 50 శాతం, జీఎస్‌డీపీకి 50 శాతం ప్రాధాన్యతనిస్తూ సీట్ల విభజన జరగాలన్న తన డిమాండ్‌పై 'ఇండియా' కూటమి నేతలతో ఆయన చర్చించనున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లు వంటి అంశాలపై జాతీయ స్థాయిలో ఇతర పార్టీలతో కలిసి ఉమ్మడి కార్యాచరణ రూపొందించే అవకాశం ఉంది. మరోవైపు, తెలంగాణకు రావాల్సిన పెండింగ్ నిధులు, అభివృద్ధి పనులపై కేంద్ర మంత్రులను కలిసి విన్నవించనున్నారు.

# ఆర్టీసీ సమస్యలను పరిష్కరించుకుందాం.. సమ్మె వద్దు: పొన్నం

### ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న పొన్నం
### 1,134 కారుణ్య నియామకాలను పూర్తి చేశామని వెల్లడి
### పీఆర్సీ పరిశీలనలో ఉందన్న మంత్రి



ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లడం సరైన నిర్ణయం కాదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వ బకాయిలైన పీఎఫ్ (రూ. 600 కోట్లు), సీసీఎస్ (రూ. 300 కోట్లు)లను భారీగా తగ్గించామని... 2,978 కొత్త బస్సులను ప్రవేశపెట్టామని తెలిపారు. 1,134 కారుణ్య నియామకాలు పూర్తి చేశామని, కొత్త ఉద్యోగాల భర్తీ తుది దశలో ఉందని వెల్లడించారు. ఇటీవల 2.1% డీఏ అమలు చేశామని, పీఆర్సీ పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల 90కి పైగా డిపోలు లాభాల్లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై ఉన్నత స్థాయి కమిటీ అధ్యయనం చేస్తోందని వివరించారు. విలీనం, యూనియన్ల గుర్తింపు మినహా మిగిలిన అన్ని అంశాలపై చర్చలకు తన తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కార్మికులు సమ్మె ఆలోచన విరమించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం 'సంస్థ పరిరక్షణ–ఉద్యోగుల సంక్షేమం–ప్రయాణికుల సౌలభ్యం' అనే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు. తమ డిమాండ్లు నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నిన్న ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందించారు.

# 70 నియోజకవర్గాల్లో సమీకృత ఒ
# గురుకుల పాఠశాలలకు శ్రీకారం చుట్టాం: పొంగులేటి



### విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్న పొంగులేటి
### ప్రత్యేక కల్లూరు నియోజకవర్గం ఏర్పాటు డీలిమిటేషన్ పై ఆధారపడి ఉంటుందని వ్యాఖ్య
### సత్తుపల్లి ప్రాంతంలో 3 పెద్ద ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడి

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం, కల్లూరు మండలం చెన్నూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మొదటి విడతలో 70 నియోజకవర్గాల్లో రూ. 200 కోట్లతో ఈ సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు కేవలం శిలాఫలకాలకే పరిమితం కాకుండా, నిర్ణీత సమయంలోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కల్లూరును ప్రత్యేక నియోజకవర్గంగా మార్చడం అనేది కేంద్ర ప్రభుత్వం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజన సమీకరణలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. సత్తుపల్లి ప్రాంతంలో మూడు పెద్ద ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని, పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రుల నిర్మాణాలను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఆర్థిక సవాళ్లు ఎదురైనా రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 బోనస్ వంటి పథకాలకు, విద్య, వైద్యానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, జిల్లా కలెక్టర్ అనుదీప్, అడిషనల్ కలెక్టర్ శ్రీజతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# పోలీసు వాహనం ఢీకొని ఏఎస్ఐ మృతి.. పాత కక్షలతోనే హత్యని కుటుంబం ఆరోపణ

### సంగారెడ్డి జిల్లాలో విషాద ఘటన
### పోలీసు వాహనం ఢీకొని ఏఎస్ఐ గోవింద్ నాయక్ మృతి
### ఇది ప్రమాదం కాదు, హత్యేనని కుటుంబ సభ్యుల ఆరోపణ
### ఘటన తర్వాత పరారైన హోంగార్డు రామారావు

సంగారెడ్డి జిల్లాలో విధి నిర్వహణలో ఉన్న ఓ ఏఎస్ఐని పోలీసు వాహనం ఢీకొట్టడంతో ఆయన ప్రాణాలు కోల్పోయారు. మానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దుర్ఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మానూర్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్న గోవింద్ నాయక్ విధుల్లో ఉన్న సమయంలో హోంగార్డు రామారావు నడుపుతున్న పోలీసు వాహనం అదుపు తప్పి నేరుగా గోవింద్ నాయక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గా యాలయ్యాయి. వెంటనే స్పందించిన తోటి సిబ్బంది ఆయనను నారాయణఖేడ్‌లోని ఆసు పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆయన తుదిశ్వాస విడిచారు. అయితే, ఈ ఘటనపై మృతుని కుటుంబ సభ్యులు సంచలన ఆరోపణలు చేస్తున్నారు. ఇది ప్రమాదవశాత్తు జరిగింది కాదని, పాత కక్షల నేపథ్యంలో హోంగార్డు రామారావు కావాలనే వాహనంతో ఢీకొట్టి హత్య చేశాడని ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే రామారావు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సొంత శాఖలోనే ఓ అధికారి ఇలా అనుమానాస్పద స్థితిలో మృతిచెందడం పోలీసు వర్గాల్లో కలకలం రేపింది.

# ఏపీలో తిరిగే తెలంగాణ ఆర్టీసీ బస్సుల ఛార్జీలు తగ్గింపు

### ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులతో సమానంగా కొత్త ఛార్జీల అమలు
### గతంలో ఉన్న రూ.130 వరకు అదనపు ఛార్జీల వ్యత్యాసానికి తెర
### బస్సుల్లో వృద్ధులు, దివ్యాంగుల సీట్లపై ఆర్టీసీ ఉన్నతాధికారులు కీలక ఆదేశాలు
### వారి సీట్లలో ఇతరులు కూర్చోకుండా చూడాలని సిబ్బందికి స్పష్టమైన సూచనలు

ఏపీ ఆర్టీసీ ప్రయాణికులకు ఒకేసారి రెండు శుభవార్తలు అందించింది. రాష్ట్రంలో రాకపోకలు సాగించే తెలంగాణ ఆర్టీసీ (టీజీఎస్‌ఆర్టీసీ) బస్సుల్లో ఛార్జీలను ఏపీఎస్‌ఆర్టీసీతో సమానం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. అదే సమయంలో ఏపీలో తిరిగే బస్సుల్లో వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం ప్రత్యేక ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే... ఏపీలో తిరిగే తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటివరకు ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల కంటే ఛార్జీలు ఎక్కువగా ఉండేవి. ప్రయాణించే దూరాన్ని బట్టి ఈ వ్యత్యాసం రూ.20 నుంచి రూ.130 వరకు అదనంగా ఉండేది. దీనివల్ల ప్రయాణికులు కొంత ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరిస్తూ, తాజాగా టీజీఎస్‌ఆర్టీసీ బస్సు ఛార్జీలను ఏపీఎస్‌ఆర్టీసీ ఛార్జీలతో సమానంగా సవరించినట్లు అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ టి. దేవరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయంతో రెండు రాష్ట్రాల మధ్య బస్సు ప్రయాణం మరింత సులభతరం కానుంది. మరోవైపు ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వృద్ధులు, దివ్యాంగులకు ప్రాధాన్యం ఇచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. వారి కోసం ప్రత్యేకంగా కేటాయించిన సీట్లలో వారే కూర్చునేలా చూడాలని బస్సు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గత కొంతకాలంగా ఈ రిజర్వ్‌డ్ సీట్లలో ఇతరులు కూర్చోవడం వల్ల అర్హులైన వారికి అసౌకర్యం కలుగుతోందంటూ పలు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో స్పందించిన ఉన్నతాధికారులు, అన్‌రిజర్వ్‌డ్ బస్సుల్లో వృద్ధులు, దివ్యాంగుల కోసం కేటాయించిన సీట్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. ఒకవేళ ఆ సీట్లలో ఇతరులు కూర్చుని ఉంటే, వారిని సున్నితంగా ఒప్పించి ఖాళీ చేయించి, వృద్ధులు లేదా దివ్యాంగులకు కేటాయించాలని డ్రైవర్లు, కండక్టర్లకు స్పష్టం చేశారు. ఈ రెండు నిర్ణయాలు ప్రయాణికుల సంక్షేమం పట్ల ఆర్టీసీ యాజమాన్యం చూపిస్తున్న శ్రద్ధకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్

తమకు సంక్రమించాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల మంది ఉన్న టూవీలర్స్ మెకానిక్ లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టూవీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. రాష్ట్రంలో ముదిరాజ్ సామాజికవర్గానికి ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటుచేయాలని ముదిరాజ్ సంఘం ఆంధ్రపదేశ్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

### శంషాబాద్ ఎయిర్‌పోర్టులో
# నకిలీ సీఐఎస్‌ఎఫ్ అధికారి

తిరుగుతున్నాడు. అయితే అతడి ప్రవర్తన పట్ల శంషాబాద్ పోలీసులకు అనుమానం వచ్చింది. వెంటనే అతడి వద్దకు వెళ్లి ప్రశ్నించారు. ఆ ప్రశ్నలకు బాలకృష్ణ తడబడటం, పొంతన లేని సమాధానాలు చెప్పడంతో.. అతడు ఫేక్ అధికారి అని వారు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే అతడిని అదుపులోకి తీసుకున్న శంషాబాద్ పోలీసులు.. విచారణ జరపగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తాను సీఐఎస్‌ఎఫ్‌లో పనిచేస్తున్నానంటూ.. యువతులను నమ్మించి.. వారిని బాలకృష్ణ బురిడీ కొట్టిస్తున్నట్లు శంషాబాద్ పోలీసులు గుర్తించారు. ఇక శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దర్జాగా సీఐఎస్‌ఎఫ్ దుస్తులు వేసుకుని తిరుగుతుండటం గమనార్హం. ఇక నిందితుడు బాలకృష్ణ చెప్పిన విషయాలు విని.. పోలీసులే అవాక్కయ్యారు. యువతులను పెళ్లి పేరుతో మోసం చేసేందుకే తాను ఇలా సీఐఎస్‌ఎఫ్ అధికారిని అంటూ తిరుగుతున్నట్లు చెప్పడంతో పోలీసులు షాక్ అయ్యారు. తాను సీఐఎస్‌ఎఫ్ అధికారిని అంటూ ఇప్పటివరకు 67 మంది మహిళలను మోసం చేసినట్లు చెప్పడంతో పోలీసులు నోరెళ్లబెట్టారు. పోలీస్ అధికారుల వేషం వేసుకుని.. మ్యాట్రిమోనీ డాట్‌కామ్‌లో పలువురు యువతులకు తాను వల వేసినట్లు బాలకృష్ణ పోలీసుల విచారణలో వెల్లడించాడు. ఆ తర్వాత వారిని మాటల్లో పెట్టి.. రకరకాల మోసాలకు పాల్పడినట్లు అంగీకరించాడు. దీంతో బాలకృష్ణపై కేసు నమోదు చేసిన శంషాబాద్ పోలీసులు.. ఈ కేసులో మరింత లోతైన దర్యాప్తును చేపట్టారు.

# బిహార్ సీఎంగా బీజేపీ నేత

రాజ్యసభకు వెళ్లడం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. నితీష్ కుమార్ కుమారుడు నిషాంత్ కుమార్ కూడా రాజకీయ అరంగేట్రం చేయబోతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా, వాస్తవానికి గతేడాది శాసనసభ ఎన్నికలకు ముందే నితీష్ కుమార్‌ను తప్పిస్తారనే ప్రచారం జరిగింది. కానీ, ఆయన పట్ల బిహార్ ప్రజల్లో ఉన్న ఆదరణ, అద్భుతమైన ట్రాక్ రికార్డ్ దృష్ట్యా బీజేపీ తొందరపాటు నిర్ణయం తీసుకోలేదు. నితీష్ కుమార్ క్యాబినెట్‌లో డిప్యూటీ సీఎంగా పనిచేసిన 57 ఏళ్ల సామ్రాట్ చౌదరి.. ఓబీసీల్లో ప్రముఖ వర్గం కుష్వాహ కమ్యూనిటీకి చెందిన నేత. బిహార్‌లో యాదవుల తర్వాత ఈ సామాజిక వర్గం ప్రాబల్యం ఎక్కువ. ప్రస్తుతం ఆయన కియోరి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. నితీష్ కుమార్ పార్టీ జేడీ(యూ).. ఇదే సామాజిక వర్గం నేతను ముఖ్యమంత్రిని నియమించాలని బీజేపీని కోరింది. ఇక, 1990లో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించిన చౌదరి.. లాలూ ప్రసాద్ యాదవ్ పార్టీ ఆర్జేడీ నుంచి ప్రస్థానం ప్రారంభించారు. అనంతరం జేడీయూలో.. చివరకు 2017లో బీజేపీలో చేరడం వంటి అనేక రాజకీయ ఫిరాయింపులకు పాల్పడ్డారు. నితీష్ కుమార్ తర్వాత సీఎం పదవికి ఈయన ప్రధాన పోటీదారుగా ఉన్నారు. తన సమృద్ధి యాత్ర సందర్భంగా సామ్రాట్ చౌదరికి మద్దతు తెలపాలని బిహార్ ప్రజలను నితీష్ కోరారు. మధ్యలో కొన్నేళ్ల మినహా 2005 నుంచి జేడీయూకి బీజేపీ ఒక చిన్న భాగస్వామిగా ఉంది. కానీ, సీఎం పదవి కోసం ఈ రోజు వరకు వేచి ఉండాల్సి వచ్చింది. మొత్తం 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో జేడీయూకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా.. బీజేపీకి 89 సీట్లు ఉన్నాయి.

## నన్ను కూడా ఇరికించాలని
## చాలా ట్రై చేశారు... వాళ్ల వల్ల కాలేదు: జగ్గారెడ్డి

### రేవంత్ రెడ్డిపై బీజేపీ నేతల వ్యాఖ్యలపై జగ్గారెడ్డి ఫైర్
### బీజేపీ నేతల వ్యాఖ్యలకు విలువ లేదని మండిపాటు
### అన్యాయాన్ని ప్రశ్నిస్తున్న సీఎంను టార్గెట్ చేస్తున్నారని ఆగ్రహం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఘాటుగా స్పందించారు. గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ నేతల ఆరోపణలకు ఎలాంటి విలువ లేదని కొట్టిపారేశారు. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వల్ల దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణకు జరిగే అన్యాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, అది జీర్ణించుకోలేకనే బీజేపీ నేతలు ఆయన్ని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వస్తున్న భూ దందాల ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. గతంలో తనపై కూడా ఇలాంటి ఆరోపణలు చేశారని, అయితే ఎలాంటి ఆధారాలు చూపించేకపోయారని ఎద్దేవా చేశారు. ఆ తర్వాత కూడా తనను ఎక్కడో ఒకచోట ఇరికించాలని తెగ ట్రై చేశారని... కానీ, సాధ్యం కాకపోవడంతో చాలా నిరాశ చెందారని అన్నారు. సమస్యల ప్రాతిపదికన చర్చించకుండా కేవలం బురదజల్లడమే లక్ష్యంగా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని, ఇది సరికాదని ఆయన హితవు పలికారు. రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటం రాష్ట్ర ప్రయోజనాల కోసమని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు అండగా ఉంటాయని జగ్గారెడ్డి పునరుద్ఘాటించారు.ఒ

## అంబేద్కర్ అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నారు: కవిత



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఫోరమ్ ఆధ్వర్యంలో కవిత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంబేద్కర్ అంటేనే ధైర్యం అని అన్నారు. పేదల తలరాతను మార్చగలిగే శక్తి భారత రాజ్యాంగానికి ఉందని పేర్కొన్నారు. అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్న అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం ప్రయత్నిద్దామని పిలుపునిచ్చారు. ఈరోజు తెలంగాణ ప్రత్యేక తెలంగాణగా ఏర్పడిందంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే అని పేర్కొన్నారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 3 లేకపోతే, ఆ రాజ్యాంగం మనకు శక్తిని ఇవ్వకపోతే తెలంగాణ ఉద్యమానికి నైతిక పునాది లేకపోయేదని అన్నారు. అంబేద్కర్ ఇచ్చిన ధైర్యంతో మనం ఈ ప్రభుత్వంపై కూడా పోరాడి పేదవారికి న్యాయం చేయాలనుకుంటున్నామని అన్నారు. ఈ భూమి మీద అంబేద్కర్ వ్యతిరకులు ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి మాత్రమేనని ఆరోపించారు. ప్రభుత్వానికి ఇప్పటికైనా బుద్ధి రావాలని కవిత అన్నారు.

## చీర్యాల బూత్ 284లో అంబేద్కర్ జయంతి వేడుకలు



నాగారం, ఏప్రిల్14:-(వాయిస్ టుడే)చీర్యాలబూత్ నెంబర్ 284లో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలు బూత్ అధ్యక్షుడు బత్తుల ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల జిల్లా కన్వీనర్, బీజేపీ జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాస రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అంబేద్కర్ తో అనుబంధమున్న 5 స్థలాలను పంచతీర్థ పేరుతొ అభివృద్ధి చేశారని అలాగే అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు పార్టీ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చీర్యాల శక్తికేంద్రం ప్రముఖ్ కోల మల్లేష్ యాదవ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోడ నర్సింగ రావు, కంచమీది సుదర్శన్, మాజీ వార్డు సభ్యులు కోల మహంకాళి యాదవ్, ఏలూరి సుధాకర్, మలగాళ్ళ శివకుమార్, బత్తుల చందర్, బత్తుల కుమార్, అనంపురం శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, కంచమీది శ్రీనివాస్, గుడ్డేల భాను ప్రకాష్, కొనింటి జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



## సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

నాచారం (వాయిస్ టుడే): అంబేద్కర్ జయంతి వేడుకలు నాచారం లో ఘనంగా నిర్వహించారు. నాచారం అంబేద్కర్ విగ్రహం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. పరమేశ్వర్ రెడ్డి, మాజీ సైనికుడు సంతోష్ రెడ్డిలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ప్రపంచానికి ఆదర్శం అని తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టిన సంతోష్ రెడ్డిని ఆయన అభినందించారు. సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మహనీయులైన అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ తండ్రులు బ్రిటిష్ భారతీయ సైన్యానికి చెందినవారని, పూలే కుమారుడు కూడా ఆర్మీ కి చెందిన వ్యక్తి అని తాను కూడా ఆర్మీ లో పనిచేసి వచ్చినవాడినని తాము సైనిక కుటుంబం అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు మహనీయుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాచారం అంబేద్కర్ విగ్రహం కమిటీ సభ్యులు, వివిధ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని పలు డివిజన్లలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

### వేడుకల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14(వాయిస్ టుడే ): రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ సర్కిల్ వద్ద హెచ్ఎంటి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల తో పాటు సూరారం, జీడిమెట్ల విలేజ్ , కొంపల్లిలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమసమాజ స్వాప్నికుడు అని, దళిత బహుజన వర్గాలకు ఎనలేని కృషి చేసిన ఆశాజ్యోతి, భారతదేశానికి దృఢమైన రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడని, అంటరానితనం, అస్పృశ్యతా వంటి అసమానతలపై అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు, వారి ఆశయ సాధకై మనమందరం ముందుకు సాగాలని తెలియజేశారు...అదేవిధంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ప్రక్కన ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ మహేశ్వరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జగద్గిరిగుట్టలో ఘన నివాళులు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14(వాయిస్ టుడే ): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135 జయంతిని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్. షిరిడిహిల్స్ . ఆర్జీకే కాలనీ. జగద్గిరి నగర్. వద్ద ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహానికి తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి నగర్.డివిజన్ మాజీ కార్పొరేటర్. విజయ శేఖర్ గౌడ్.అధ్యక్షుడు రుద్ర అశోక్. వేణు యాదవ్ దాసు. అంజయ్య. మహేందర్ హనుమంతు .యాదగిరి. పరశురాములు యాకయ్య. గణేష్ నరేష్. మనోజ్ నాని. దుర్గేష్. బ్రహ్మచారి నారాయణ ప్రభాకర్ నవీన్ వెంకటేష్. సంపత్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి




నాగారం, ఏప్రిల్ 14:-(వాయిస్ టుడే): కుషాయిగూడ డివిజన్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నామని పలువురు పేర్కొన్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సమానత్వం కల్పించిన ఆయన రాజ్యాంగ ఆశయాలను మనం అందరం కలిసి ముందుకు తీసుకెళ్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేటి మహిపాల్ రెడ్డి , కుషాయిగూడ డివిజన్ టీచర్స్ కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమానత్వం విద్య న్యాయం స్వాభిమానానికి ఆయన జీవితమే మార్గదర్శకం బి కే ఆర్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14(వాయిస్ టుడే): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బహదూర్ పల్లి 294 డివిజన్ దుండిగల్ డివిజన్లోని పలు బస్తీలలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాలలో పాల్గొన్న బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమానత్వం విద్య న్యాయం స్వాభిమానానికి ఆ మహనీయుని జీవితమే మనందరికీ మార్గదర్శకం ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కలగాలని కలలు కన్న మహానుభావుడు మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ .. ఆయన ఆశయాలను ఆచరిద్దాం .. సమాన సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఆర్ సాదు యాదవ్ కుమార్ యాదవ్ రాహుల్ ప్రవీణ్ ముదిరాజ్ రచ్చ నాయక్ ఆటో యూనియన్ నాయకులు ఎస్.కె యాకూబ్ నవీన్ రెడ్డి యాదగౌడ్ పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## విద్య లేకపోతే స్వేచ్ఛ అసంపూర్ణమని చదువు విలువను ప్రపంచానికి చాటిన మహోన్నత నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14(వాయిస్ టుడే): బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని 132 – జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామం పోస్ట్ ఆఫీస్, పైప్ లైన్ రోడ్డు ప్రాంతాలలో నిర్వహించిన కార్యక్రమాలలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్య లేకపోతే స్వేచ్ఛ అసంపూర్ణమని చదువు విలువను ప్రపంచానికి చాటిన మహోన్నత నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అశోక్, బేకు మోహన్, వెంకటేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే గణేష్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, బాల మల్లేష్, మాధవ రావు, వీరంశెట్టి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతి నగర్ మరియు సాయి నగర్ ప్రాంతాల్లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ సమానత్వానికి ప్రతీక. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంగా ఉండాలి. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు యువజన నాయకులు పాల్గొన్నారు.




## కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయాలం లో . పింకేశ్ కుమార్, ఐఏఎస్ , కుత్బుల్లాపూర్ జోనల్ కమి షనర్ అద్యర్యంలో డ్ర్ . బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమయం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డి. శంకర్ సింగ్, డిప్యూటీ కమిషనర్, జీడిమెట్ల సర్కిల్-55, కుమారి. లావణ్య, డిప్యూటీ కమిషనర్, చింతల్ సర్కల్, జోనల్ , శ్రీ మహేందర్ , యూబిడి మేనేజర్ , ఖాసిఫ్ హుస్సైన్ , డి వై . ఈ ఈ ఎస్ డబ్ల్యు ఎం, సాయి లికిత, ఎ ఈ ఎస్ డబ్ల్యు ఎం , మరియు జిలానీ పాషా, జవాన్ హాజరు కావడం జరిగినది, కుత్బుల్లాపూర్ జోనల్ సిబ్బంది , జీడిమెట్ల సర్కల్, చింతల్ సర్కల్ ఆఫీసులో పనిచేయుచున్న అందరూ ఉద్యోగస్తులు పాల్గొనడం జరిగినది.

## మహానేత "డా. బి.ఆర్. అంబేద్కర్" వారి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన భౌరంపేట్ బి ఆర్ ఎస్ నాయకులు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14(వాయిస్ టుడే ): భారత రాజ్యాంగ శిల్పి, సమాజ మార్పుకు ప్రతీక అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక ఆర్ఎంపి డాక్టర్ ప్రేమ్ కుమార్ నిర్వహించిన ఉచిత కంటి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ డా. బి.ఆర్ అంబేద్కర్ జీవితం ఒక వ్యక్తి ఆలోచనతో, విద్యతో, దృఢ సంకల్పంతో సమాజాన్ని ఎలా మార్చగలడో చూపించిన గొప్ప ఉదాహరణ అని అన్నారు. అణగారిన వర్గాల నుండి ఎదిగి, దేశానికి రాజ్యాంగాన్ని అందించిన ఆయన కృషి భారత ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేసిందని. ఆయన రూపొందించిన రాజ్యాంగం కేవలం చట్టాల సమాహారం మాత్రమే కాదు --- అది ప్రతి పౌరుడికి సమానత్వం, న్యాయం కల్పించే జీవన విధానమని అన్నారు. సమాజంలో శతాబ్దాలుగా ఉన్న అసమానతలు, అన్యాయాలు, వివక్షలను ఎదుర్కొని వాటిని సవాల్ చేసిన ధైర్యం అంబేద్కర్ ప్రత్యేకతని. ఆయన పోరాటం కేవలం ఒక వర్గం కోసం కాదని --- సమాజం మొత్తం సమానత్వం వైపు పయనించడానికి ఒక విప్లవం లాంటిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మురళీ యాదవ్ విష్ణువర్ధన్ రెడ్డి మరియు నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ కమిటీ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## సరైన ప్రణాళికతో కృషి చేస్తే విజయం వరిస్తుంది

### శ్రీచైతన్య కళాళాల ఎగ్జిక్యూటివ్ డీన్ శ్రీవనారెడ్డి

హైదరాబాద్ :ఏప్రిల్ 14; ( వాయిస్ టూ డే) విద్యార్థులు శ్రమ, పట్టుదలతో పాటు సరైనప్రణాళికతో కృషి చేస్తేనే విజయం వరిస్తుందని శ్రీచైతన్య కళాళాల ఎగ్జిక్యూటివ్ డీన్ శ్రీవనారెడ్డి అన్నారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన అంబర్పేట, ఉప్పల్ ఐడీఏ శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు శరణ్య, జీవన, ఆర్న, తక్షిత కన్నా, నివేదిత, లాస్యప్రియ, హరిణి, సహస్ర, మౌనిక, విక్రాంత్ రెడ్డి, సాత్విక్, కీర్తన, పూజ తదితరులను ఆమె అభినందించి సన్మానించారు. అసోసియేట్ డీన్లు మణికంత, ఉదయకిరణ్, ఏజీఎంలు సతీష్ కుమార్, అంకిరెడ్డి, ప్రిన్సిపల్స్ సుజాత, వల్లీమాధవి, అరుణామాధురి, తిరుపతి, పరమేశ్, రమణారెడ్డి, సంతోష్, బాలరాజు, నరసింహ, భానుప్రకాష్, మహేశ్ పాల్గొన్నారు.




## నాచారంలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

నాచారం (వాయిస్ టుడే):నాచారం డివిజన్,ఎచ్ నగర్ డివిజన్ పరిధిలోనిపలు కాలనీలలో జరిగిన డా దీ= అంబేద్కర్ 136వ జయంతి వేడుకలలో పాల్గొని ఆమహనీయునికి పుష్పాంజలి ఘటించిన మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్.జంగం అశోక్. కృష్ణంరాజు.నరేష్ క్రాంతి. యాదగిరి. మహేష్.మహేందర్. సహదేవ.ఆశన్న.నర్సింగ్. పార్షిరాం. హరి. వెంకటేష్.అర్జున్. ధనం. సందీప్. కుమార్. ప్రవీణ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి,డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు గడ్డం రాజిరెడ్డి,గందమల్ల గోపి, నవీన్ చింటూ, వేణుగోపాల్, సురేందర్ స్వామి, క్రాంతి కుమార్, మంజులవాణి, అరుణ, పార్వతి మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబర్పేట్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

### పాల్గొన్న అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎర్రబోలు నరసింహారెడ్డి

హైదరాబాద్ :ఏప్రిల్ 14;( వాయిస్ టూ డే): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని అంబర్పేట్ శ్రీ రమణ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి, పులిజాల గెలవయ్య, డాక్టర్ శిరీష ఓం ప్రకాష్ యాదవ్, సురేష్ గౌడ్ హాజరై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతు అంబేద్కర్ ఆశయాలను, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తదితరలు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### పటాన్చెరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



పటాన్చెరు: దేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని.. మంగళవారం పటాన్చెరు పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి, బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని తెలిపారు.. నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. ఎంపీడీవో యాదగిరి, మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, మెట్టు కుమార్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రుద్రారం శంకర్, వెంకటేష్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, అశోక్, అఫ్జల్, శ్రీ రాములు, పృథ్వీరాజ్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### వడకపల్లిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాల ఆవిష్కరణ



అమీన్పూర్: మహనీయుల జీవితాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని వడకపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలను మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందని తెలిపారు. సమాజంలోని అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.

చిన్న వయస్సు నుంచే అనేక కష్టాలు, వివక్షలను ఎదుర్కొన్న అంబేద్కర్, విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురావచ్చని ప్రగాఢంగా నమ్మిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించి, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలకు పునాది వేశారని అన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో విశిష్ట స్థానం పొందిందని తెలిపారు. ప్రస్తుతం యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరించి, విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. దేశ చరిత్రలో అజరామరుడైన మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం దేశభక్తి, ధైర్యం, నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. స్వరాజ్య స్థాపన లక్ష్యంగా ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని తెలిపారు. యువత శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ సర్పంచులు లలిత మల్లేష్, భాస్కర్ గౌడ్, పాండు, మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పెద్దలు రాంరెడ్డి, పుర ప్రముఖులు, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో హైడ్రా కూల్చివేతల సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తల మీడియా సమావేశం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాణిక్ యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీనీ కూల్చివేయడం దారుణం. మా తాతల ఆస్తిలో ఉన్న భవనం కు ఎలాంటి నోటీసులు ఇయ్యకుండా కూల్చివేయడం దారుణం. 148 సర్వే నెంబర్ లో 36 గుంటలు మా తాత ఆస్తులు, హైడ్రా నిబంధనలకు విరుద్ధంగ పట్టా భూముల్లో ఉన్న నిర్మాణాలను సైతం కూల్చివేతలకు పాలపడుతుంది. నియోజక వర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. శనివారం 2వ శనివారం ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినం అని తెలిసి 2000 మంది పోలీసు బలగాలతో వచ్చి జనాలను బయభ్రాంతులకు గురిచేశారు. ఐలాపూర్ గ్రామలో పట్టా 148 సర్వే నంబర్ లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కావాలనే కక్షకట్టుకొని కూల్చివేశారు. భూభారతి లో పట్టాగ ఉన్న ల్యాండ్ లో బిఆర్ఎస్ నాయకుడు మాణిక్ యాదవ్ భవనం కక్షపూరితంగ కూల్చివేశారు. అదే సర్వేనెంబర్ లో ఉన్న వేరే భవనాలను వదిలేశారు. మాణిక్ యాదవ్ నూతనంగా కొనుగోలు చేసిన కారును సైతం తుక్కు తుక్కు గ పగలగొట్టారు. చిన్నగా జీవనోపాధి కోసం ఏర్పాటు చేయకుండా ఆర్వో ప్లాంట్ ను సైతం కూల్చివేశారు, ఉద్దేశపూర్వకంగానే బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేసి పని కట్టుకొని కూల్చివేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలను సామాన్య ప్రజలను బయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. అమీన్ పూర్ లప్రియల్ వ్యాపారులు పెట్టుబడులు పెట్టీ హైదర్ భయభ్రాంతుల వల్ల నష్టపోతున్నారు. నిబంధనల ప్రకారం 15 రోజులు ముందు నోటీసులు ఇవ్వడం లేదు. బి ఆర్ ఎస్ నాయకులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి, లేదంటే ప్రజల ఆక్రోశానికి గురికాక తప్పదు. మాణిక్ యాదవ్ పై జరిగిన విషయంలో హై కోర్టు లో కేసు పెడుతున్నాము.



## ఇంద్రేశం మున్సిపాలిటీలో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ ప్రమీల కౌన్సిలర్ అంతిరెడ్డి, అనంతరం మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆయన చూపిన దారిలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేన మున్సిపాలిటీ చైర్మన్ ప్రమీల కౌన్సిలర్లు అంతిరెడ్డి 9వ వార్డు కౌన్సిలర్ రమేష్ మరియు కౌన్సిలర్ రమేష్ గ్రామ పెద్దలు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఆశయాల సాధన కాంగ్రెస్‌తోనే సాధ్యం

### ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే

### ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం దేశంలో ఒక కాంగ్రెస్ పార్టీనే పని చేస్తుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యమైందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతో దళితుల్లోని అన్ని కులాలకు సామాజిక న్యాయం జరిగిందన్నారు.దీంతోనే సీఎం రేవంత్ రెడ్డి ఎన్ని రకాల అడ్డంకులు, ఇబ్బందులు ఎదురైనా వర్గీకరణ చేశారని గుర్తు చేశారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఉప్పల్ క్రాస్ రోడ్డు లో కాంగ్రెస్ పార్టీ ఎస్.సి సెల్ బ్లాక్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు.హోం మంత్రి అమిత్ షా నిండు పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేశారన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ సి సెల్ బ్లాక్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, ఈగ అంజయ్య ముదిరాజ్, రఘుపతి రెడ్డి,తెల్కల మోహన్ రెడ్డి, అకిటి ఆగం రెడ్డి, రాజేష్ ముదిరాజ్ సల్ల ప్రభాకర్ రెడ్డి, ఖజా మౌలానా, బుసం రఘునాథ్ రెడ్డి,అల్వాల భాస్కర్, మంద మురళి కృష్ణారెడ్డి,గౌరిగే మహేష్, రామ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, బూత్కూర్ రాజు, రత్నం, సత్యనారాయణ చారి, తోకట రాజు, బాకారం అరుణ్, గోపాల్, జనగాం రామకృష్ణ, ఆఫ్జల్, అన్వార్,కంచమిది శ్రీను, నాగూర్ భాష, మోహన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ద

## యాదగిరిగుట్ట నల్లచేరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని నల్లచెరువు గోదావరి జలాలతో నిండి అలుగు పారుతుండటంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నల్లచెరువు నిండిపోవడం వల్ల పట్టణంలోని ప్రధాన మురికి కాలువ పూర్తిగా ప్రక్షాళనకు లోనై, స్వచ్ఛమైన కాలువగా మారుతుందని తెలిపారు. దీనివల్ల పట్టణంలో పరిశుభ్రత పెరుగుతుందని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కలుగుతుందని పేర్కొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ సేవలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి: ఉప్పల్ ఎమ్మెల్యే



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- లండన్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బిఆర్ అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని, సమానత్వం,న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయులు అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ లండన్‌లో ఉన్న సమయంలో ఎంతో ముఖ్యమైన పనులు చేశారు. ఆయన జీవితం లో లండన్ ఒక కీలకమైన దశగా చెప్పవచ్చు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో, ఆర్థిక శాస్త్రంలో ( ఎకనామిక్స్) చదివారు. గ్రేస్ ఇన్ లో న్యాయ విద్య ( లా ) అభ్యసించారు. ఆయన ఎకానామిక్స్‌లో డాక్టరేట్ ( డి ఎస్ సి ) కూడా పొందారు.అలాగే భారత ఆర్థిక వ్యవస్థపై పరిశోధనలు..బ్రిటిష్ పాలనలో భారతదేశ ఆర్థిక పరిస్థితులపై లోతైన పరిశోధనలు చేశారు. " ద ప్రాబ్లం ఆఫ్ ద రూపీ వంటి ప్రముఖ గ్రంథాన్ని రచించారు. న్యాయవేత్తగా తయారీ, లండన్‌లో బారిష్టర్ గా శిక్షణ పొందారు.తరువాత భారతదేశంలో గొప్ప న్యాయవేత్తగా ఎదగడానికి ఇది బలమైన పునాది అయ్యింది.సామాజిక దృక్పథం అభివృద్ధి,యూరప్‌లోని ప్రజాస్వామ్య వ్యవస్థలు, సమానత్వ భావనలు ఆయన ఆలోచనలపై ప్రభావం చూపాయి.భారతదేశంలో అణగారిన వర్గాల కోసం పోరాడే సంకల్పం మరింత బలపడింది. రాజకీయ అవగాహన పెంపు బ్రిటిష్ పాలన విధానాలు, చట్టాలు గురించి లోతుగా అధ్యయనం చేశారు.ఇది తరువాత భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకంగా ఉపయోగపడింది. లండన్‌లో అంబేద్కర్ గారు విద్య, పరిశోధన, మరియు ఆలోచనా పరంగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు. అదే ఆయనను తరువాత భారత రాజ్యాంగ నిర్మాతగా నిలిపింది అని ఆయన అన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివి

### :- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- డా. బి. ఆర్. అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తెలిపారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం వద్ద, భువనగిరి పట్టణములో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, భువనగిరి ఆర్ డి ఓ కృష్ణా రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ వాణి,వైస్ చైర్మన్ మంజుల, గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేణుక బాబురావు ,ప్రజా ప్రతినిధులు, యస్ .సి సంఘం సభ్యులు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం మాట్లాడుతూ మహనీయుని జయంతిని ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా జరుపుతున్నందుకు




అందరికీ నా యొక్క నమస్కారములు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. అంబేద్కర్ చిన్నప్పటి నుంచే అనేక సామాజిక వివక్షలు, కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ, విద్యపై ఆసక్తిని కోల్పోకుండా కృషి చేసి ఉన్నత స్థాయికి ఎదిగారు.విద్య, సామాజిక చైతన్యం ద్వారా మాత్రమే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు.డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగాన్ని గొప్ప మహానుభావుడని అన్నారు.దళితులు మరియు వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాటం చేశారు.భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా, విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూబడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి అంబేద్కర్ బాటలో మనమందరం ముందుకు వెళ్లాలన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి , ప్రజా ప్రతినిధులు, ఎస్సీ సంఘ నాయకులు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.




## కత్తితో కాకుండా కలంతో యుద్ధం చేసిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**అంబేద్కర్ జయంతి సందర్భంగా భువనగిరి ఏరియా ఆసుపత్రి వద్ద అన్నదానం ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- కత్తితో గన్నుతో కాకుండా కలంతో పెన్నుతో పోరాట యుద్ధం చేసి గెలిచిన యోధుడు అన్ని వర్గాలకు హక్కులను సాధించిన ధీరుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, పచ్చల కట్ట సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు, 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్, యువజన కాంగ్రెస్ నాయకులు పడిగల రేణుక ప్రదీప్ లు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ కి నివాళులర్పించిన అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుతూ కత్తితో కాకుండా కలంతో ఎలా పోరాడాలో గన్నుతో కాకుండా పెన్నుతో సమాజ అసమానతలపై తిరుగుబాటు చేయాలో అంబేద్కర్ ని చూసి నేర్చుకోవాలని, ఈ ప్రపంచంలో అత్యంత జ్ఞానవంతుడు సుమారుగా 32 డిగ్రీలు సంపాదించిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ అని, ఐక్యరాజ్యసమితి అగ్రరాజ్యం అమెరికా యావత్ ప్రపంచం అంతా అంబేద్కర్ ని కీర్తించడం అంటే భారతదేశానికి అంబేద్కర్ తీసుకువచ్చిన గుర్తింపు అందరం అర్థం చేసుకోవాలని ప్రపంచంలో భారతదేశం ఈ స్థాయిలో ఉందంటే అంబేద్కర్ రచించిన పటిష్టమైన రాజ్యాంగమే కారణమని అన్నారు. అంబేద్కర్ గారి స్ఫూర్తితో అందరం ముందుకు వెళ్లాలని సుమారు 1000 మంది రోగులు వారి బంధువులు పేదలు సామాన్య ప్రజలకు అన్నదానం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేజ్ చిస్తి, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, కౌన్సిలర్ సుమయ్య తబస్సుశీ, తాహీరా బబ్లు, జంగిటి వినోద్, గుర్రాల శ్రీనివాస్, నాయకులు దర్గాయి గణేష్, జాలిగం శివ, నీలం నరసింహ, దర్గాయి శ్యామ్ కుమార్, కుతాడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేటలో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఘనమైన నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: మాసాయిపేటలోని బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అంబేద్కర్ విగ్రహానికి పులామాల వేసి ఘనంగా నివాళులర్పించారు..ఆ తర్వాత రోడ్డు భద్రత లో భాగంగా అవగహన కల్పించడం కోసం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాను. భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయానికి మార్గదర్శిగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ .చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, విద్యను ఆయుధంగా తీసుకుని ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించి, భారతదేశానికి గొప్ప దిశానిర్దేశం చేశారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన గొప్ప కృషి.సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు, కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం ఎన్నటికీ మరువలేనిది. “విద్య పొందండి, సంఘటితమవండి, పోరాడండి” అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకం. ప్రభుత్వం కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పేదలు, దళితులు, బీసీల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా కృషి కొనసాగుతోంది. యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని చదువులో ముందుండి, సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలి. సమానత్వం, సోదరభావం, న్యాయం అనే విలువలను మన జీవితంలో ఆచరించాలి.చివరగా, మనమందరం కలిసి అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమానత్వ సమాజాన్ని నిర్మించేందుకు కట్టుబడి ఉండాలి.



## అంబేద్కర్ జయంతి వేడుకల్లో తనకు మాట్లాడే అవకాశం కల్పించని సంక్షేమ అధికారి సాహితీని నిలదీసిన మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబు రావు

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి పట్టణంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో భాగంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మార్కెట్ చైర్మన్ రేఖ బాబు రావు కి మాట్లాడే హక్కు లేదా అని..గతం లో కూడ ఇలా నే అవమానం జరిగిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని స్థానిక అధికారులు ఎందుకు చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణ హక్కుల్లో భాగంగానే నాకు ఈ పదవి వచ్చిందని ఆమె అన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కుమ్మం అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు గమనించాలన్నారు. దళితులకు చిన్న చూపు చూపిస్తున్న సంక్షేమ అధికారి సాహితీ తనను ఎందుకు టార్గెట్ చేస్తున్నారని,ఈ అధికారి ని వెంటనే సస్పెండ్ చెయ్యాలి అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.




## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం..

**ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నిసంగి విద్యాసాగర్**

**బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు గణం: బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నిసంగి విద్యాసాగర్**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి పట్టణ లోని స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహనియలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నిసంగి విద్యా సాగర్ ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా అధ్యక్షులు నిసంగి విద్యాసాగర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు..శారదా,యాదగిరి, సురేష్, సోమయ్య, బొమ్మ వెంకటేష్,ఎదమ ప్రవీణ్, తదితరులు పాల్గోన్నారు.



## యాదగిరిగుట్ట లో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు

**ఘనమైన నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అంబేద్కర్ విగ్రహానికి పులామాల వేసి ఘనంగా నివాళులర్పించారు..ఆ తర్వాత రోడ్డు భద్రత లో భాగంగా అవగహన కల్పించడం కోసం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాను. భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయానికి మార్గదర్శిగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, విద్యను ఆయుధంగా తీసుకుని ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించి, భారతదేశానికి గొప్ప దిశానిర్దేశం చేశారు.

ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన గొప్ప కృషి.సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు, కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం ఎన్నటికీ మరువలేనిది. “విద్య పొందండి,సంఘటితమవండి, పోరాడండి” అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకం. ప్రభుత్వం కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పేదలు, దళితులు, బీసీల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా కృషి కొనసాగుతోంది.యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని చదువులో ముందుండి, సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలి. సమానత్వం, సోదరభావం, న్యాయం అనే విలువలను మన జీవితంలో ఆచరించాలి.చివరగా, మనమందరం కలిసి అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమానత్వ సమాజాన్ని నిర్మించేందుకు కట్టుబడి ఉండాలి.

# మహనీయుల స్ఫూర్తితో ఐక్యతను చాటుదాం

# జిల్లా కేంద్రంలో ఘనంగా భీమ్ యాత్ర ఘణం

## భీమ్ యాత్రలో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నాయకులు

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్ ల స్ఫూర్తితో అణగారిన వర్గాల ఐక్యతను చాటుదామని మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నాయకులు అన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భీమ్ యాత్ర ప్రారంభం సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటిత పరచి విద్యా ఆవశ్యకతను తెలిపిన మహనీయుడు జ్యోతిరావు పూలే అయితే ఈ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి మనుషులందరూ సమానమే అని సమాన హక్కులు కల్పించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అలాగే హక్కులు అనేవి అడుక్కుంటే రావని పోరాడి సాధించుకోవాలని చెప్పిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.వారు సూచించిన మార్గాలను, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం ముందుకు సాగాలని అన్నారు.భారత రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాల ప్రజలు అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భీమ్ యాత్ర హైదరాబాద్ చౌరాస్తా నుండి ప్రారంభమై నల్గొండ చౌరస్తా, జంఖాన్ గూడా, బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా, పాత బస్టాండ్ నుండి తిరిగి అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. యాత్రలో పాల్గొన్న... బట్టు రాంచంద్రయ్య,నాగరం అంజయ్య , బర్రె జహంగీర్,దొనకొండ రాములు సురుపంగా శివలింగం, ఎండి ఇలియస్, కర్తల శ్రీనివాస్ ,ఇటుకల దేవేందర్, కుతడి



సురేష్, నాగరం శంకర్, కనుకుంట్ల రమేష్ కోటి, చింతల శివ ,వనం రాజు, కారుపటి రాజు,బర్రె నరేష్, కౌన్సిలర్స్, బొంతల నర్సింగ్ రావు, జాలిగం విగ్నేష్, బర్రె పూజిత, బట్టుపల్లి అనురాధ, బర్రె ప్రమీల, గాయపక శ్రవణ్,జాలిగం శివ,కాశపక మహేష్ ,ఆనంపట్ల కృష్ణ, దుబ్బ రామకృష్ణ మాదిగ సురేష్, వడ్డేపల్లి దాస్, హాస్టల్ విద్యార్థులు, జైభీం ఆటో యూనియన్ తదితరులు పాల్గొన్నారు.

# కాచిగూడ మహాసభ కార్యాలయంలో ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో గాయిత్రి హోమం ఘనంగా నిర్వహణ

**– మున్నూరు కాపుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వాలకు విజ్ఞప్తి**

హైదరాబాద్ : ఏప్రిల్ 14(వాయిస్ టుడే) కాచిగూడలోని మహాసభ కార్యాలయంలో ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో గాయిత్రి హోమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. లోక కళ్యాణం, సమాజ శ్రేయస్సు కోసం వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మున్నూరు కాపులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మరింత అభివృద్ధి చెందాలని, యువతకు విద్యా, ఉపాధి అవకాశాలు పెంచాలని, అలాగే చట్టసభల్లో మహిళలకు తగిన రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. హోమం అనంతరం పునరుద్ధరించిన మహాసభ కార్యాలయాన్ని మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్టు మాజీ చైర్మన్ మ్యాడం వెంకటరావు చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభ్యున్నతి కోసం



విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, యువత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ముందుకు రావాలని సూచించారు. సమాజంలోని ప్రతి కుటుంబం ఐక్యంగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ మున్నూరు కాపుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేయాలని, విద్యార్థులకు హాస్టల్ సదుపాయాలు, స్కాలర్‌షిప్‌లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరింత విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. సమాజ ఐక్యత, పరస్పర సహకారం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మహాసభ ప్రధాన కార్యవర్గ సభ్యులు గందు సతీష్ కుమార్, కార్యదర్శులు చెల్మిల్లి మహేష్ కుమార్, తోట శంకర్, ఆఫీస్ కార్యదర్శి ఆకుల రాకేష్, మహాసభ కన్వీనర్లు దండు నరేందర్, సకుర్ ఉదయ్ చందర్, గర్దాస్ అంజయ్య, మహాసభ కోశాధికారి కావేటి అజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు బాబు దయానంద్, కొమ్ము దామోదర్, మించు నర్సింగ్ రావు, గుండం రమేష్, పద్మనాభం, కాసాల నర్సింగ్ రావు, పత్తి అనిల్, హరీష్ కుమార్, అడ్వకేట్ అన్నపూర్ణ, బండారు జ్యోతి, మహాసభ మహిళా అధ్యక్షురాలు చామకూర సుజాత, పిల్లి అన్నపూర్ణ, వైష్ణవి, వార్డెన్ రమేష్, ప్రభాకర్, అనూష, ఆర్ఆర్ డిస్ట్రిక్ట్ వార్డు సభ్యులు అరవింద్, యువకమండలి ప్రధాన కార్యదర్శి దండు ఆనంద్, కోశాధికారి మార్పల్లి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ 135వ జయంతి ని పురస్కరించుకొని ఉప్పల్ సర్కుల్లో ని పలు డివిజన్లో అంబేద్కర్ కి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన ....బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్.ఉప్పల్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి, చిల్కానగర్ డివిజన్లోని షెడ్యూల్ కులాల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి మరియు ఈస్ట్ కళ్యాణపురి వార్డు ఆఫీస్ ప్రాంతంలో సందీప్ భూషణ్ వారి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ కి ఘనంగా నివాళులర్పించారు,

ఉప్పల్ చౌరస్తాలో మేడ్చల్ మల్కాజ్గిరి షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు . అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బింగి శ్రీనివాస్ , మాస శేఖర్,ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్ అశోక్ చారి ,సుందర్, ఎండి షఫీ ,ఎండి హనీఫ్, నర్సింగ్ నేత,శ్యామ్,బాలు మొదలగు వారు పాల్గొన్నారు.



## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు గణం

**రామంతపూర్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావుపాల్గొన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, రామంతపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సంతోష్ గుప్త ఆధ్వర్యంలో రామంతపూర్ మెయిన్ రోడ్‌లోని మినీ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు సమర్పించారు.అదేవిధంగా, రామంతపూర్ బాగాయత్ పరిధిలోని బాలకృష్ణ నగర్‌లో శ్రీ పడిగం నాగేష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కూడా పాల్గొని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన అపార సేవలు, రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చూపిన దూరదృష్టి, సమానత్వం మరియు న్యాయం కోసం చేసిన కృషిని వివరించారు.ఈ కార్యక్రమంలో ముత్తినేని జగదీష్, రేవు నరసింహ, వేముల తిరుపతయ్య, నారాయణ దాసు,తాళ్లమంగ, వీణ, పబ్బల రాము, పర్రి శ్రీను,మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## స్టేట్ టాపర్ జోహా ఉన్నిసా... 496/500 - స్టేట్ 1వ స్థానం

జూబ్లీహిల్స్ 14 ఏప్రిల్ (వాయిస్ టుడే ) జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్.. జోహా ఉన్నిసాను శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. మంచిగా చదివి కుటుంబ సభ్యులకు, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ( CMS) సి ఎమ్ ఎస్ -- కామర్స్ మేనేజ్‌మెంట్ స్టడీస్ గత 22 సంవత్సరాలుగా అకాడెమిక్ ప్రతిభను కొనసాగిస్తూ, ప్రొఫెషనల్ అకాడమీగా జూనియర్ ం డిగ్రీ కాలేజీల్లో విశేష ఫలితాలు సాధిస్తున్నదని తెలిపారు. అప్రతిహత విజయం వరుసగా 14 సార్లు స్టేట్ ఫస్ట్ (2013--2026) తెలంగాణలో ఈ ఘనత సాధించిన ఏకైక కాలేజీ అని పేర్కొన్నారు.



## బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద పలువురు కాంగ్రెస్ నేతల ఘన నివాళులు

కూకట్ పల్లి; ఏప్రిల్ 14(వాయిస్ టుడే): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 136వ జయంతి వేడుకలు కూకట్‌పల్లి నియోజకవర్గంలో అపూర్వ ఉత్సాహం, ఘనతతో నిర్వహించారు. ఈ నేపథ్యంలో వాడవాడలా అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు గౌరవ నివాళులు అర్పించారు. కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద కాంగ్రెస్ నాయకుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన అంబేద్కర్ విగ్రహాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికో, మతానికో పరిమితి కాదని, ఆయన ఆలోచనలు సమాజంలోని ప్రతి వర్గానికి మార్గదర్శకమని అన్నారు. కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ఆయన చేసిన సేవలు అపారమని కొనియాడారు. భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకమైందని తెలిపారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా అల్లాపూర్, బాలానగర్, కేపీహెచ్బీ టెంపుల్ బస్ స్టాప్, వై జంక్షన్, ఓల్డ్ బోయిన్‌పల్లి, దయార్ గూడ వంటి ప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలిసి బండి రమేష్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రతి డివిజన్‌లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ, ఎస్సీ, బీసీ సెల్ నాయకులు, సేవాదళ్ సభ్యులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీగా పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి సందర్భంగా మూసాపేట్ వడ్డెర బస్తీలో డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహానికి ఘన నివాళులు

కూకట్ పల్లి : ఏప్రిల్ 14(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని వడ్డెర బస్తీలో బైండ్ల సాయిలమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నేడు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యులు బైండ్ల హనుమంతరావు, బైండ్ల నర్సింగ్ రావు, పాతపల్లి శివ ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపించిన మార్గం సమాజానికి ఆదర్శమని, సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మాజీ కార్పొరేటర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించారు. సమాజ ఐక్యతకు, సామాజిక న్యాయానికి అంబేద్కర్ ఆశయాలు మార్గదర్శకమని నాయకులు తెలిపారు.

## బాలానగర్‌లో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**



కూకట్‌పల్లి : ఏప్రిల్ 14(వాయిస్ టుడే) సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలానగర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ దళిత సంక్షేమ సంఘం నాయకుల ఆహ్వానం మేరకు సైబరాబాద్ మున్సిపల్ జనసేన పార్టీ కో–ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినమ్రంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, డా. అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహానుభావుడని కొనియాడారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి ఆయన చేసిన నిరంతర పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన సమానత్వం, విద్య, స్వాభిమానము, సామాజిక న్యాయం మార్గంలో నడుస్తూ సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత ఆయన ఆలోచనలను అవగాహన చేసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు, నాగేంద్ర, వేముల మహేష్, జెన్నీ సునీల్, పందుగ సూర్య, నరేశ్, ఎస్. సుధీర్, ఆర్. దీపక్, పోలెబోయిన శ్రీనివాస్, బండ్రెడ్డి రణదీప్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

**జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు**

హైదరాబాద్,ఏప్రిల్ 14: అంబర్ పేట నియోజకవర్గం లోని వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. బర్కత్ పుర, కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్ పేట, బాగ్ అంబర్ పేట తదితర ప్రాంతాల్లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీనియర్ కాంగ్రెస్ నేత, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో దిడ్డి రాంబాబు పాల్గొని అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు అంతా ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అంబేద్కర్ కుల వివక్ష వంటి సామాజిక దురాచారాలపై పోరాటం చేస్తూ, సమాజంలో వెనుకబడిన వర్గాల వారికి విద్యా, సమానత్వం, గౌరవం లభించే విధంగా కృషి చేసిన మహానీయుడని ఆయన కొనియాడారు. అంబేద్కర్ చేసిన అవిశ్రాంత కృషి ఫలితమే నేడు మన రాజ్యాంగం రూపొందించబడిందని, ప్రతి పౌరుడికి దీని ద్వారా సమాన హక్కులు లభిస్తున్నాయని తెలిపారు. నేటి యువత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని దిడ్డి రాంబాబు సూచించారు.

# అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కేపీహెచ్‌బీలో ఘన నివాళులు

**– పారిశుద్ధ కార్మికులకు సన్మానం, అన్నప్రసాదం పంపిణీ**

కూకట్ పల్లి : ఏప్రిల్ 14(వాయిస్ టుడే): అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు 251 డివిజన్ కర్ణాటక బ్యాంక్ ఆరవ ఫేజ్ ప్రాంతంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ కేపీహెచ్‌బీ కన్వీనర్ డా. ఎన్. గురుప్రసాద్ మరియు రత్నకుమారి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరావు హాజరై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్



సేవలను స్మరించుకున్నారు. వారి చేతుల మీదుగా అన్నప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులను శాలువాలతో సన్మానించి, వారికి బహుమతులు అందజేశారు. సమాజ నిర్మాణంలో పారిశుద్ధ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారి సేవలను గుర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. అలాగే డాక్టర్ అంబేద్కర్ చూపించిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ద్వారా అభివృద్ధి సాధించాలనే ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రీతం రెడ్డి, సుధా రవి, కోటేశ్వరరావు, సుబ్బారెడ్డి, కౌండిన్య, బీజేపీ సీనియర్ నాయకులు మోహన్ కృష్ణ, గాంధీ రాజు, రేఖ, కోటిలింగం, కామేశ్వరరావు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఎల్బీనగర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




## అంబేద్కర్ ఆశయాలు ఆచరణలో పెట్టాలి

### -- సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 14: ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వివిధ కూడళ్లలో భారత రాజ్యాంగ శిల్పి, మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన మిద్దెల జితేందర్, డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.

1947లో స్వతంత్ర భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అంబేద్కర్ గారు, అనేక అవరోధాలు, వివక్షలను ఎదుర్కొంటూ భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దారని తెలిపారు. 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, గౌరవం, న్యాయం కల్పించే గొప్ప గ్రంథంగా నిలిచిందని పేర్కొన్నారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం అపూర్వమని, ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకాలని జితేందర్ అన్నారు. "అంబేద్కర్ ఆశయాలను కేవలం జయంతి రోజునే కాకుండా ప్రతి రోజూ ఆచరణలో పెట్టాలి. సమానత్వం, సామాజిక న్యాయం కోసం మనమందరం కట్టుబడి ఉండాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

ప్రస్తుతం దేశంలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక అసమానతలను దృష్టిలో ఉంచుకుని అంబేద్కర్ సిద్ధాంతాలు మరింత అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ ప్రధాన కార్యదర్శి బండి సురేందర్, పూరి బద్రీనాథ్, యాదగిరి కేకే, కట్ట వెంకటేష్, సందయ్య, పాశం జగన్, విజయలక్ష్మి, శ్రావణ్, అశోక్, రవి, సురేష్, జంగయ్య, వెంకటేష్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయసాధనకు ప్రభుత్వం కృషి

### టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

తొర్రూరు, ఏప్రిల్ 14 వాయిస్ టుడే : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు.హ్యూమన్ రైట్స్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకులు మంగళపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఝాన్సీ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఆయా రంగాల్లో కృషిచేసిన పలువురికి హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో పురస్కారాలు ప్రధానం చేశారు.హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ తో కలిసి ఝాన్సీ రెడ్డి మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆయన రాజ్యాంగ స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వం నడుస్తోందని స్పష్టం చేశారు. దళితులు, అణగారిన వర్గాల అభివృద్ధి, విద్య, ఉద్యోగ అవకాశాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో పాలన సాగుతోందని,ఇది దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడే ప్రభుత్వం అని పేర్కొన్నారు. విద్య ఒక్కటే పేదల బతుకులను మారుస్తుందని అంబేద్కర్ చెప్పిన మాటలను అనుసరిస్తూ ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు.దళిత, ఆదివాసీ విద్యార్థుల కోసం మెస్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచినట్లు వివరించారు.దళిత వర్గానికి చెందిన వ్యక్తికి డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రిగా అవకాశం కల్పించడం ద్వారా, సామాజిక సమానత్వానికి ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు.

అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని,ఆ దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. హ్యూమన్ రైట్స్ ఫర్ సోషల్ జస్టిస్ సేవలు ప్రశంసనీయమని, హక్కుల కోసం సంస్థ పనిచేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు గొల్లపెల్లి మహేష్. అశోక్ గౌడ్, డివిజన్ కమిటీ సభ్యులు కుమ్మరి రామ్మూర్తి, డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్,మండల ప్రెసిడెంట్ ఉమేష్,సతీష్,కుంభం మహేష్ గౌడ్,శ్రీనివాస్,మహంకాళి మల్లేష్, పాల్గొన్నారు.



## జాతీయ స్థాయికి ఎంపికైన రైల్వే గేట్ బడి విద్యార్థిని

### శుభాకాంక్షలు తెలిపిన ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు

హనుమకొండ,వాయిస్ టుడేలి వరంగల్ నగరంలోని అండర్ రైల్వే బ్రిడ్జి సమీపంలోని పేరుకవాడ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రైల్వే గేట్ విద్యార్థిని ఇందులేఖ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైనారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ అంకేశ్వరపు సృజన మధు శిక్షణలో రైల్వే గేట్ బడిలో అరవ తరగతి చదువుతున్న ఇందులేఖ జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీల్లో మెరుగైన ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం విశేషం. ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు మంగళవారం ఉదయం వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి తమిళనాడు ఎక్స్ ప్రెస్ లో జట్టుతో ఇందులేఖ బయలుదేరింది. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి మాట్లాడుతూ రైల్వే గేట్ బడికి ఫిజికల్ డైరెక్టర్ గా పదోన్నతిపై వచ్చిన అంకేశ్వరపు సృజన అనతికాలంలోనే రైల్వే గేట్ బడిని సాఫ్ట్ బాల్ క్రీడాకారుల అడ్డగా మార్చివేసినారని తెలిపారు. జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేలా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. అండర్ 14 బాలికల విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికైన ఇందులేఖను జాతీయ స్థాయికి ఎంపికయ్యేలా కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ అంకేశ్వరపు సృజన లకు సాఫ్ట్ బాల్ అసోసియేషన్ తరుపున అభినందనలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడానికి ఢిల్లీ వెళుతున్న జట్టుకు వరంగల్ రైల్వే స్టేషన్లో శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఫిజికల్ డైరెక్టర్లు అంకేశ్వరపు సృజన,మధు,నరేష్,ఇతర జిల్లాల సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు,కోచ్ లు,క్రీడాకారులు,తల్లితండ్రులు ఉన్నారు.

## హక్కుల రక్షణ కోసం ఐక్యంగా పోరాడుదాం

### ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ నేతల పిలుపు



ఖమ్మం ఏప్రిల్ 14 ( వాయిస్ టుడే ): సామాజిక సమానత్వం కోరుతూ,నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం భరతమాత ముద్దుబిడ్డ,భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ మహానీయుడు భారత రాజ్యాంగం ద్వారా కార్మిక వర్గానికి కల్పించిన హక్కుల రక్షణ కోసం ఐక్యంగా కలిసి పోరాడుదామని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ఖమ్మం రీజియన్ అధ్యక్షులు గుండు మాధవరావు,డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య లు పిలుపునిచ్చారు. భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఉదయం సిహెచ్.వి రామయ్య స్మారక భవనం వద్ద ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం డిపో కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గుర్రం రామారావు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఏర్పాటు అయింది.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి మాధవరావు,రోశయ్య లు ప్రసంగిస్తూ అనేక అవమానాలు అసమానతలు తన జీవిత కాలంలో ఎదుర్కొన్న బి.ఆర్ అంబేద్కర్ స్వాతంత్ర భారతదేశానికి అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. అందులో కార్మిక వర్గానికి అనేక సౌకర్యాలు, హక్కులు కల్పించారని పేర్కొన్నారు.అయితే నేడు రాజ్యాంగంలో నిర్దేశించిన హక్కులు,సౌకర్యాలు కాలరాయ పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పెట్టుబడిదారులకు, యజమానులకు అనుకూలంగా విధానాలు రూపొందిస్తున్న నేటి కాలంలో కార్మిక వర్గం రాజ్యాంగం నిర్దేశిత హక్కుల రక్షణ కోసం మరింత ఐక్యంగా పోరాడాలని,బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా హక్కుల రక్షణ కోసం ఐక్య పోరాటాలే కార్మికులకు శరణ్యమని పేర్కొన్నారు.సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా,హక్కుల రక్షణ కోసం పోరాడటమే అంబేద్కర్ మహాశయునికి మనము ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ అంబేద్కర్ చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులర్పించిన ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు రీజినల్ మహిళా కన్వీనింగ్ కమిటీ నాయకురాలు డి.సరిత డిపో నాయకురాలు ఎస్.రామలక్ష్మి,డిపో కమిటీ కోశాధికారి గడ్డం అయోధ్య,నాయకులు బుగ్గవీటి లింగమూర్తి,షేక్ మౌలానా,దస్తగిరి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఆకుతోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనలో 'ఫ్రెండ్స్ ఫరెవర్ యూత్'

### ముదిగొండలో ఘనంగా జయంతి వేడుకలు




ముదిగొండ మండలం ఏప్రిల్ 14 వాయిస్ టుడే: అజ్ఞానపు చీకట్లను పారద్రోలడానికి అంబేద్కర్ సిద్ధాంతం ఎంతో అవసరమని, ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా యువత ముందుకు సాగాలని ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ముదిగొండ మండల కేంద్రంలో 'అంబేద్కర్ నగర్ ఫ్రెండ్స్ ఫరెవర్ యూత్' ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ సహకారంతో బాటసారులకు, స్థానికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ.. ఎండల తీవ్రతను తట్టుకోవడానికి మజ్జిగ ఏ విధంగా సహాయపడుతుందో, సమాజంలోని రుగ్మతలను తొలగించడానికి బాబాసాహెబ్ స్ఫూర్తి ఆ విధంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ సమాజ సేవలో భాగస్వాములు కావడం గర్వకారణమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫరెవర్ యూత్ సభ్యులు, అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు మరియు స్థానికులు పాల్గొన్నారు. అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ముగించారు.



## అంబేద్కర్ ఆలోచనలు స్ఫూర్తిదాయకం

### సామాజిక కార్యకర్త బంటు సురేందర్

హైదరాబాద్, ఏప్రిల్ 14: అంబేద్కర్ ఆలోచన విధానం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రముఖ సామాజిక కార్యకర్త, అంబర్ పేట నియోజకవర్గం సీనియర్ నేత బంటు సురేందర్ అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం అంబర్ పేట నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల్లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రపంచ స్థాయిలో మన దేశం నిలిచిపోయేలా చేసిన మహానీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దేశ పౌరులంతా ఐక్యంగా ఉన్నారంటే అందుకు అంబేద్కర్ రచనలే కారణమన్నారు. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో మనకు అభించిన హక్కుల వెనుక రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మేధస్సు, త్యాగం, దూరదృష్టి ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులను లోతుగా అధ్యయనం చేసి, వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగంలో పెద్దపీట వేసి అంబేద్కర్ వారికి అనేక హక్కులు కల్పించారన్నారు.



## వెంకట్ రెడ్డి నగర్‌లో డెవలప్మెంట్ అసోసియేషన్ ఎన్నికలపై డిమాండ్ పెరుగుతోంది

సంతకాల సేకరణలో భారీగా కాలనీ వాసుల భాగస్వామ్యం

ఆలస్యంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆవేదన

ఉప్పల్, ఏప్రిల్ 14: వెంకట్ రెడ్డి నగర్‌లో డెవలప్మెంట్ అసోసియేషన్ ఎన్నికలను తక్షణమే నిర్వహించాలనే డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు స్వచ్ఛందంగా పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఎన్నికలు ఆలస్యం కావడం వల్ల కాలనీలో అభివృద్ధి పనులు ప్రభావితమవుతున్నాయని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమస్యలు పెరుగుతున్నాయని, వాటి పరిష్కారానికి ప్రజాస్వామ్య పద్ధతిలో కొత్త కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కోర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధి కోసం పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం అత్యవసరమని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

**కోర్ కమిటీ సభ్యులు:** జి. శంకరయ్య గౌడ్, వి. వెంకన్న గౌడ్, బనాలా నారాయణ, బిల్లాకంటి యాదయ్య, గజ్జల మల్లయ్య, సోమశేఖర్ గౌడ్, పి. సోమయ్య గౌడ్, జి. యాదమ్మ, ఎన్. శ్రీనివాస్ చారి, పాల నరసింహ, బుచ్చిరెడ్డి, భూపాల్ రెడ్డి, సలీం, గడ్డం నరసింహ, కనకయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

### తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

తొర్రూరు, ఏప్రిల్ 14 వాయిస్ టుడే : తొర్రూర్ డివిజన్ కేంద్రంలో డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను తెలంగాణ ప్రాంత ప్రజా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత ప్రముఖ ఆర్థిక వేత్త, న్యాయవాది, రాజకీయ నాయకుడు, సంఘసంస్కర్త, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారన్నారు.1990 లో ఆయనకు భారతరత్న పురస్కారం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు, మోడల్ స్కూల్ జిల్లా కో కన్వీనర్ లక్ష్మణ్, నెల్లికుదురు మండల అధ్యక్ష కార్యదర్శులు కొండ సుధాకర్, చెన్నోజు కళ్యాణ్, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి అమరగొండ మహేందర్, దంతాలపల్లి మండల గౌరవ అధ్యక్షులు హరిబాబు, పెద్దవంగర మండలప్రధాన కార్యదర్శి కోడూరు మధుసూదన్ రెడ్డి, నర్సింహులపేట అధ్యక్షులు మహాదేవుని వీరేశం, జిల్లా టెక్నికల్ వింగ్ కన్వీనర్ బాల లింగం, మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి సిరిపాటి రాజేంద్ర, గూడూరు మండల కో కన్వీనర్ లింగాల మణి ,గుజరాతి శివకుమార్, గంధం వెంకన్న మొదలగు వారు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆయుధాలు.
## చట్టబద్ధత... నైతికత.. విజ్ఞానం!!...

ఖమ్మం ఏప్రిల్ 14 ( వాయిస్ టుడే): వేల ఏళ్ల సామాజిక అణిచివేతను, వ్యవస్థీకృత అసమానతలను కేవలం తన మేధో శక్తితో సవాలు చేసిన అజయ్యోధుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. 18 91 ఏప్రిల్ 14న జన్మించిన ఆయన అంటరానితనం అనే సామాజిక వ్యాధికి వ్యతిరేకంగా ఎక్కుపెట్టిన శక్తివంతమైన బాణం. కేవలం తిరుగుబాటు అంటే విధ్వంసం కాదని, అది విజ్ఞానంతో కూడిన పునర్నిర్మాణం అది ఆయన నిరూపించారు. చారిత్రక నేపథ్యంలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో భారత రాజ్యాంగ రచన సాగింది. వ్యక్తిగత స్వేచ్ఛకు పెద్దపీట వేస్తూనే, సామాజిక న్యాయం మరియు ఆర్థిక సమానత్వాన్ని మేలవించిన ఆయన సమతుల్య దృక్పథం అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది. కార్మికుల పనిగంటలను 12 నుండి 8 గంటలకు తగ్గించడం ద్వారా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఆయన తెచ్చిన సంస్కరణలు నేటికీ పారిశ్రామిక రంగంలో ప్రామాణికంగా నిలుస్తున్నాయి. జాతీయ నేర గణాంకాల సంస్థ ఇతర సామాజిక అధ్యయన నివేదికలు చూపుతున్నట్లుగా సామాజిక అసమానతల అవశేషాలు ఇంకా పూర్తిగా అంతరించిపోలేదు. రాజ్యాంగం అందించిన హక్కులు న్యాయవ్యవస్థలోని రక్షణలు విద్యా అవకాశాల విస్తరణ ఇవన్నీ అంబేద్కర్ ఆలోచనల ప్రత్యక్ష ఫలితాలు.

సాంకేతిక యుగంలో కూడా సామాజిక న్యాయం సమాన అవకాశాలు మానవ గౌరవం వంటి అంశాలు చర్చలో నిలవడం ఆయన ఆలోచనల సమకాలీనతను స్పష్టం చేస్తుంది. వ్యవస్థలను ధ్వంసం చేయడం కాదు వాటిని సరిదిద్దడం అదే అంబేద్కర్ మార్గం. చట్టబద్ధత, నైతికత, విజ్ఞానం ఈ మూడు ఆయుధాలతో చేసిన పోరాటం యుగాలను దాటే శక్తి కలిగింది. నేటి భారతం ఎదుగుతున్న ప్రతి అడుగులోనూ ఆయన మేధస్సు ప్రతిధ్వనిస్తుంది. తిరుగుబాటు అంటే అల్లర్లు, కాదు, అది అవగాహనతో కూడిన మార్పు, అదే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన శాశ్వత సత్యం. అని ప్రముఖ కవి రచయిత డాక్టర్ బుక్కా సత్యనారాయణ అంబేద్కర్ ఆలోచనల నుంచి ప్రేరణ ఎంతో పొందామని వివరించారు.



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

**ముత్తారం ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గోపి**

ముదిగొండ మండలం ఏప్రిల్ 14 వాయిస్ టుడే : ముదిగొండ మండలం ముత్తారం గ్రామం మాదిగ రిజర్వేషన్ పోరాటాల సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ప్రధాన సెంటర్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి,ఎమ్మార్పీఎస్, శ్రేణులు పాల్గొని జై భీమ్ నినాదాలతో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కుక్కల గోపి, నారాపొంగు కిరణ్, లంజపల్లి వెంకటేశ్వర్లు, కొప్పుల నాగరాజు, నారపొంగు బుచ్చయ్య, నారపొంగు శ్రీను, బొడ్డు రవి, నారపొంగు ఉపేందర్, లంజపల్లి ఉదయ్, నారపొంగు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## ముదిగొండ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

ముదిగొండ మండలం ఏప్రిల్ 14 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటనలో భాగంగా ముదిగొండ మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని, అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు, కొండబాల కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్, వెంకటాపురం సర్పంచ్ కందుల బాలచంద్రం, నాయకులు మల్లెల అజయ్, గుడిపూడి బుచ్చయ్య, ఉసికల రమేష్ పాల్గొన్నారు.

## 19 ఏప్రిల్ 2026న
## తెలంగాణ మోడల్ పాఠశాల ప్రవేశ పరీక్ష

**ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్**



బోయినపల్లి ఏప్రిల్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) : తెలంగాణ మోడల్ పాఠశాలల్లో 2026-2027 విద్యాసంవత్సరం గాను 6వ తరగతి నుండి 10వ తరగతి ప్రవేశ పరీక్ష 19 ఏప్రిల్ 2026 (ఆదివారం) నాడు నిర్వహించబడును. 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 12.00 వరకు మరియు 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.00 నుండి సాయంత్రం 4.00 వరకు నిర్వహించబడును. ప్రవేశ పరీక్ష స్థానిక బోయినపల్లి మోడల్ స్కూల్ లో నిర్వహించబడును. ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను telanganams.cgg.gov.in వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు పరీక్షలోని 100 ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి మరియు సమాధానాలను OMR షీట్లపై గుర్తించాలి. హాల్ టికెట్ యొక్క సూచనలను పాటిస్తూ పరిక్షా కేంద్రానికి సకాలంలో చేరుకోగలరు.

# అంబేద్కర్ ఆశయాలను గౌరవిద్దాం..





## ట్రాఫిక్ నిబంధనలను పాటిద్దాం: ఏసీపీ తిరుపతి రెడ్డి

ముదిగొండ మండలం ఏప్రిల్ 14 వాయిస్ టుడే: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం న్యూ లక్ష్మీపురం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలతో పాటు 'అరైవ్-అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గ్రామంలోని ఆయన విగ్రహానికి ఏసీపీ తిరుపతి రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ స్థానికులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు.

**రోడ్డు భద్రతపై అవగాహన**

అనంతరం నిర్వహించిన రోడ్డు భద్రతా సదస్సులో ఏసీపీ మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పుకోవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రతిజ్ఞ చేసిన అధికారులు, గ్రామస్థులు ఈ కార్యక్రమంలో సీఐలు సంజీవ్, మురళి, ఎస్ఐలు హరిత, అశోక్, గ్రామ సర్పంచ్ సలీమా ఖాసీం,ఉప సర్పంచ్ రమాదేవి గ్రామ పెద్దలు, వార్డు మెంబర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు మరియు గ్రామస్థులందరూ కలిసి రోడ్డు నిబంధనలు పాటిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.



## అంబేద్కర్ జయంతి సందర్బంగా రక్త దానం చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ ఏప్రిల్ 14 (వాయిస్ టుడే): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లంతకుంట మండలాల్లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ గారు చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అదేవిధంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఐ క్యాంప్ మరియు బ్లడ్ క్యాంప్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్వయంగా రక్తదానం చేసారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**

జమ్మికుంట ఏప్రిల్ 14 (వాయిస్ టుడే): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించగా స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంగళవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, కమిషనర్ మహమ్మద్ అయాజ్ ,మున్సిపల్ కౌన్సిలర్లు మరియు పలు రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నిరంతరం కొనసాగిద్దామని అన్నారు. బహుభాషా కోవిదుడు, బహుభాషా ప్రవీణుడు, భారతరత్న పొందుపర్చిన రాజ్యాంగంలో పొందుపరిచిన అన్ని హక్కులను సద్వినియోగం చేసుకుంటూ రాజ్యాంగాన్ని పరీ రక్షిద్దామని వారు అన్నారు. ఆర్టికల్ 13, 14, 19, 20 మహిళల, దళితుల, కార్మికుల హక్కులను ఆయన రచించి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ, ఎం డి జావిద్, ఏ ఈ వికాస్, డిపిబిఓ దీపిక, జేఏవో రాజశేఖర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ , సీనియర్ అసిస్టెంట్ వాణి శ్రీనివాస్ దళిత సంఘ నాయకులు అన్ని పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డి పేటలో అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతోత్సవం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్**



హుజురాబాద్ ఏప్రిల్ 14 (వాయిస్ టుడే): అంబేద్కర్ 135వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేట గ్రామం లో మామిడి రమేష్ అధ్యక్షతన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటాలను పూలమాలతో ఘనంగా సత్కరించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ అంబేద్కర్ జన్మదినాన్ని ఐక్యరాజ్యసమితి ప్రపంచ వైజ్ఞానిక దినంగా ప్రకటించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఇంతటి ప్రపంచ మేధావి భారతీయుడు కావడం పట్ల భారతదేశంలోని ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం అన్నారు. ఈనాడు బడుగు బలహీన వర్గాల ప్రజలు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో కొంతవరకు అభివృద్ధి చెందడం అంబేద్కర్ వారి కొరకు చేసిన కృషి ఫలితమే తప్ప మరొకటి కాదని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశించినట్లుగా అధిక సంఖ్యకులైన బలహీన వర్గాలు రాజ్యాధికారాన్ని అనుభవించినప్పుడు మాత్రమే నిజమైన స్వాతంత్రము ఈ దేశానికి సిద్ధించినట్లనే అతని కలను సాకారం చేయుటకు బడుగు బలహీన వర్గాలు అగ్రవర్ణాల నుండి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకొనుటకు ఐక్యమత్యంతో ముందుకు కదిలినప్పుడు మాత్రమే అతడు ఆశించిన ఆశయం వాస్తవ రూపం దాలుస్తుందని ఆకాంక్షించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంతెన సుమలత, కమిటీ ప్రధాన కార్యదర్శి దేవునూరి కిరణ్ కుమార్, ఉప సర్పంచ్ బోల్లవేణి అజయ్, మంతెన సురేందర్, కంకణాల తిరుపతి, గ్రామపంచాయతీ సభ్యులు ఎడ్ల కుమార్, ఎలుక పెల్లి సాల మోహన్, జూపాక కృష్ణమూర్తి, జూపాక వెంకటేశ్వర్లు, గూళ్ళ శ్రీనివాస్, నందిపేట పరమేశ్వర్, దేవు నూరి రవీందర్, ఎలుక పెల్లి మనీ, బండ అజయ్, పోగు సమ్మయ్య, కంకణాల శంకర్, కంకణాల సదానందం మరియు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేసినారు.

## బోయినపల్లి మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా
## 135 వ అంబేద్కర్ జయంతి ఉత్సవ వేడుకలు



బోయినపల్లి ఏప్రిల్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ నల్లమోహన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బోయినపల్లి బస్టాండ్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్,ఎంపీడీవో జయశీల, ఎస్సై రమాకాంత్, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ తోపాటు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు కత్తెర పాక రవీందర్ పూలమాలలు వేసి ఘన నివాళులు సమర్పించారు. మాల కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయశీల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని, సమానత్వానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని పలువురు కొనియాడారు.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.



పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ అంబేద్కర్ సమాజంలో ఉన్న అంటరానితనం, వివక్ష నిర్మూలన కోసం నిరంతరం పోరాడారని వక్తలు తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ సమానత్వ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని నాయకులు, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా బోయినపల్లి మండల కేంద్రం లో సర్పంచ్ నల్లమోహన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఐ రమాకాంత్, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్,కత్తెర పాక కొండయ్య,గుంటి శంకర్,బోయిని రాజు,కన్నం సాగర్,బొడ్డు తిరుపతి, అక్కనపల్లి కరుణాకర్,తదితరులు ఉన్నారు

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..



# 17వ పోలీస్ బెటాలియన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 14 (వాయిస్ టుడే); రాజన్న సిరిసిల్ల జిల్లా లోని 17వ పోలీస్ బెటాలియన్ ప్రధాన కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ మొదటి న్యాయ శాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ ఎం.ఐ. సురేష్ ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ పితామహుడు (ముఖ్య వాస్తుశిల్పి) అని పిలుస్తారు. స్వాతంత్ర్యానంతరం దేశానికి తొలి న్యాయశాఖ మంత్రి గా పనిచేశారు. అంబేద్కర్ కి మరణానంతరం 1990లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించింది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన కృషి విశిష్టమైనది. దళితుల హక్కుల పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించి పోరాడారు. గుర్తించదగిన సంఘటనలలో సమానత్వ జంట, మూక్ నాయక మొదలైనవి ఉన్నాయి. 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పరిపాలన నుండి దేశం విముక్తి పొందినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను మొదటి న్యాయ మంత్రిగా ఆహ్వానించింది. 29 ఆగస్టు 1947న రాజ్యాంగ ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా నియమించబడ్డాడు. దేశసేవ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అని అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని కొనియాడారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్లే దేశంలో ప్రజాస్వామ్యం, సమానత్వం వెల్లివిరుస్తున్నాయని పేర్కొన్నారు. శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులు రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించడమే ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవం అని సిబ్బందికి సూచించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషిని స్మరిస్తూ, పోలీసు శాఖ తరపున సామాజిక బాధ్యతాయుతమైన పనులలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు (RI) బి.కుమార్ స్వామి, బి. శ్రీనివాస్. ఆర్.ఎస్.ఐలు బెటాలియన్ పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## పలు పరీక్ష ఫలితాలలో సత్తా చాటుతున్న విద్యార్థిని

### ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాలలో స్టేట్ ర్యాంక్ సాధించిన లహరి



ధర్మపురి, ఏప్రిల్ 14 (వాయిస్ టుడే) : జగిత్యాల జిల్లాలోని జగిత్యాల పట్టణ కేంద్రంలో గల స్థానిక కృష్ణ నగర్ యందు నివాసం ఉంటున్న సాధారణ మధ్య తరగతి కుటుంబానికి చెందిన సాందరి కారి ఉమా – సురేష్ దంపతులు కుమార్తె అయినా సాందరి కారి లహరి గత మూడు సంవత్సరాల నుండి తన ప్రతిభను కనబరుస్తుంది. వివరాల లోకి వెళితే 2024 విద్యా సంవత్సరం నందు కండ్ల పెల్లి మోడల్ స్కూల్ జగిత్యాల యందు పదవ తరగతి విద్యాను అభ్యాసించి, ఆ ఏడాది పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో పదికీ పది జీపీఏ సాధించి స్టేట్ టాపర్ గా నిలవడమే కాకుండా బాసర ఐఐఐటీలో సీట్ సాధించి పలువురికి ఆదర్శంగా నిలిచింది. 2025 విద్యా సంవత్సరం నందు ఆల్ఫోర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజీ జగిత్యాల యందు డే స్కాలర్ గా జాయిన్ అయి ఇంటర్మీడియట్ విద్యాను అభ్యాసించి ఆ ఏడాది వార్షిక పరీక్ష ఫలితాలలో ఫస్ట్ ఇయర్ ఎంపీసీ విభాగం నుండి 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో సెకండ్ ర్యాంక్ కైవసం చేసుకోంది. తదుపరి 2026 విద్యా సంవత్సరం యందు అదే కళాశాల నుండి విద్యాను అభ్యాసించి ఈ ఏడాది ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ వార్షిక పరీక్ష ఫలితాలలో 1000 మార్కులకు గాను 995 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో థర్డ్ ర్యాంక్ పోంది పలువురికి ఆదర్శంగా నిలిచింది అని వారి తల్లిదండ్రులు గురువారం రోజు మీడియాకు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన సాందరి కారి లహరిని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్స్ ఉట్కూరి నరేందర్ రెడ్డి లతో పాటు, ఆల్ఫోర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పాలకుర్తి రజని లతో పాటు, కళాశాల అధ్యాపక సిబ్బంది, కళాశాల సిబ్బంది తమ శుభాకాంక్షలను తెలియజేస్తూ.. లహరితో పాటు ఆమె తల్లిదండ్రులు అయినా ఉమా – సురేష్ దంపతులను ఘనంగా అభినందించారు. భవిష్యత్తు నందు పై చదువు లలో కూడా మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులతో పాటు, విద్యా నేర్పిన గురువు లకు మంచి పేరు తీసుకోని రావాలి అని వారు తమ ఆశీస్సులు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయ వృత్తి.. ప్రాణదానం




నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 14: నిర్మల్ జిల్లా జర్నలిస్టుగా సామాజిక బాధ్యతగా, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను కాపాడేందుకు తరచుగా స్వచ్ఛందంగా రక్తదానం ప్రాణదానం చేయడంలో ముందుంటున్నారు..పాత్రికేయుడుగా సత్యాన్ని అన్వేషిస్తూ, కులమతాలకు అతీతంగా కరుణ, ప్రేమ, దయ, అహింసలను పాటిస్తూ పత్రిక ద్వారా వార్తలను నిష్పాక్షికంగా అందిస్తున్నాడు..సమాజంలోని వివిధ సమస్యలను వెలికితీస్తూ, రక్తదానం వంటి సామాజిక కార్యక్రమాలలో పాల్గొని,లి36 సార్లు రక్తదానం చేసి, ఆదర్శంగా నిలుస్తున్నాడు లినిర్మల్ జిల్లా స్టాప్ రిపోర్టర్ సతీష్ లి ఈరోజు అత్యవసరంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి,నిర్మల్ నందు తుల్జా అనే పేషెంట్ కు ాం రక్తం అవసరం పడగా ఎంత పనిలో తల మునకలై ఉన్న, రక్తదానం చేసి మానవత్వాన్ని నిలబెట్టాడు.

## బైంసాలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 14: డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బైంసా పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంబేద్కర్ చేసిన గొప్ప సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు సామాజిక న్యాయానికి పునాది అని పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, అలాగే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గార్లతో చర్చలు జరిపినట్లు వెల్లడించిన ఎమ్మెల్యే, బైంసా పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.50 లక్షల నిధులను త్వరలోనే ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించనున్నట్లు స్పష్టం చేశారు.

## నిర్మల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండెపోటుతో మృతి



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 14: నిర్మల్ జిల్లా మామడ మండలంలోని న్యూ సాంగ్వి గ్రామానికి చెందిన నిర్మల్ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు మండల వైస్ ఎంపీపీ ఏనుగు లింగారెడ్డి 62 సంవత్సరాలు మంగళవారం గుండెపోటుతో మరణించారు. ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న ఆయన అనారోగ్యంతో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా హఠాత్తుగా గుండెపోటు రావడంతో తుది శ్వాస విడిచారు. ఈ వార్తతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మండల నియోజకవర్గ నాయకులు లింగారెడ్డి కుటుంబానికి పగాడ సానుభూతి తెలియజేశారు.

# నిర్మల్ జిల్లా సోన్ గ్రామంలో ఘనంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమం

### పాల్గొన్న రాష్ట్ర డీజీపీ బి.శివధర్ రెడ్డి, ఐపీఎస్

### ట్రాఫిక్ నియమాలు పాటించండి -- ప్రాణాలను కాపాడండి

### రాష్ట్ర డీజీపీ బి.శివధర్ రెడ్డి ఐపీఎస్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 14: రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను పెంపొందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న లి"అరైవ్ అలైవ్"లి కార్యక్రమంలో భాగంగా ఈరోజు నిర్మల్ జిల్లా సోన్ గ్రామంలో ఘనంగా రోడ్డు భద్రత కార్యక్రమం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్ హాజరయ్యారు. డీజీపీ గారు సోన్ గ్రామానికి చేరుకోగానే ఆదివాసీ సోదరులు డప్పు చప్పుళ్ల మధ్య గుస్సాడి నాట్య ప్రదర్శన నడుమ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అలాగే ఈరోజు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, రాష్ట్ర డీజీపీ బి.శివధర్ రెడ్డి ఐపీఎస్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ కలిసి సోన్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం నిర్వహించిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా దాదాపు 500 మంది గ్రామస్తులకు రోడ్డు భద్రతపై ముఖ్య సూచనలు చేశారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలియజేశారు. ఇందులో భాగంగా అరైవ్ అలైవ్ బ్రోచర్లను విడుదల చేసి సందేశమిచ్చారు.అనంతరం రోడ్డు భద్రత నియమాల పై రాష్ట్ర డీజీపీ గారు అక్కడున్న ప్రజలతో, అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని హెచ్చరించారు. రాష్ట్రంలో అధిక శాతం మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లనే జరుగుతున్నాయని, ఇది ఆందోళనకరమని అన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేసి, అవగాహన పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ తో పాటు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,ఐపీఎస్,భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్, నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, డిపిఓ శ్రీనివాస్,జిల్లా అటవీ శాఖ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఎంవిఐ మహేందర్,జిల్లా పోలీసు అధికారులు, ఇతర అధికారులు, సర్పంచ్ వనజ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దంపల్లె గ్రామంలో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### మాదిగ హక్కుల దండోరా హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్



జమ్మికుంట ఏప్రిల్ 14 (వాయిస్ టుడే): జమ్మికుంట మండల పరిధిలోని పెద్దంపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకంతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకాలని, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని అందరూ గుర్తుంచుకోవాలని తెలిపారు. యువత అంబేద్కర్ బాటలో నడవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని అలాగే అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్క పౌరుడు ముందడుగు వేయాలని, అణగారిన వర్గాల అభ్యున్నతికై ఆయన చేసిన పోరాటం వర్ణనాతీతమణి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా ( ఎంహెచ్డి)హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు దొడ్డే శ్రీకాంత్ ,దొడ్డే దిలీప్, చిరంజీవి, పెద్దపల్లి గ్రామ సర్పంచ్ ఏగీత పద్మ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, ఏప్రిల్ 14 (వాయిస్ టుడే); ?రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను వేములవాడ పట్టణం లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణ కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ?ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీ యమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, బాబా సాహెబ్ చూపిన మార్గంలో పయనించడం ద్వారానే సామాజిక సమానత్వం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ పట్టణ కౌన్సిలర్లు, అంబేద్కర్ సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రజలు మరియు వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై భీమ్ నినాదాలతో నివాళులు అర్పించారు.

## చిగురుమామిడి మండలంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



చిగురుమామిడి, ఏప్రిల్ 14 (వాయిస్ అఫ్ ప్రజలు): భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ సాధకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు చిగురుమామిడి మండలంలో అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. మండలంలోని సుందరగిరి గ్రామంతో పాటు పలు గ్రామాల్లో ప్రజలు భారీ ఎత్తున పాల్గొని మహనీయునికి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం భారీ ర్యాలీలు నిర్వహించి, అంబేద్కర్ గారి సేవలు, ఆయన సమాజానికి చేసిన అచంచల కృషి గురించి ప్రజలకు విపులంగా వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ వేడుకలు విశేషంగా జరగడం గమనార్హం. వేడుకల సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, అంటరానితనం మరియు వివక్షపై అంబేద్కర్ గారు జీవితాంతం అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. పేదలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన అంబేద్కర్ అందరి వాడని, ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొత్తం మీద మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించేలా, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను మరింత బలపరిచేలా జరిగాయి. అలాగే మాజీసర్పంచులు శ్రీమూర్తి రమేష్, వంతడుపుల వెంకటస్వామి, నాయకులు కక్కర్ల వెంకటేశం, కొమ్ము కొమురయ్య, ఎలగందుల లక్ష్మణ్, ఎనగందుల సురేందర్, ఎలగందుల శ్రావణ్ కుమార్, వంతడుపుల తిరుపతి, వంతడుపుల శ్రీనివాస్, జేరిపోతుల శ్రీనివాస్, ఎలగందుల ప్రశాంత్, మంతెన దుర్గయ్య, కంది రమేష్ మరియు పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి, అంబేద్కర్ సంఘం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎలగందుల సంపత్, సంఘ అధ్యక్షుడు వంతడుపుల కనకయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి గొల్లేని సంపత్, ఉపసర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, మంతెన ప్రియాంక మహేందర్, పెసరి ప్రమీల శ్రీనివాస్, కావటి మంజుల తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం 15 ఏప్రిల్ 2026



## నిర్మల్ లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 14: నిర్మల్ పట్టణంలోని ట్యాంక్ బండ్ వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి లికూచాడి శ్రీహరిరావులి మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని కొనియాడారు. దళితులు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని ఆయన చెప్పిన సందేశం నేటికీ ప్రాముఖ్యతను కోల్పోలేదని అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే ఖానాపూర్ బొజ్జు పటేల్, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేశ్ చక్రవర్తి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## నిర్మల్‌లో భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన డీజీపీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 14: నిర్మల్ జిల్లా కేంద్రంలోని నిర్మల్ రూరల్ మండలం ఎల్లా పెల్లి గ్రామ శివారులో నూతన భరోసా కేంద్ర భవనాన్ని ఎస్పీ జానకి షర్మిల తో కలిసి ప్రారంభించారు. మహిళలు ఎదుర్కొంటున్న ద్రోహింస బాలికలు మహిళలపై జరుగుతున్న లైంగిక దాడి ఫోక్ కేసులు విచారణలో భరోసా కేంద్ర పాత్ర కీలకమని రాష్ట్రంలో ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలు పనితీరు దేశంలోని ఆదర్శంగా ఉందని డిజిపి శశిధర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి శశిధర్ రెడ్డి జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఎస్పీ రాజేష్ మీనా ఎస్సైలు సీఐలు భరోసా సిబ్బంది పాల్గొన్నారు



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 14: సోను మండల్ సోను వెల్మల్ బొప్పారం గ్రామాల్లో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రామ సర్పంచ్ శ్రీ దేశెట్టి నరేష్ గారికి, ఉప సర్పంచ్ దావ మల్లయ్య గారికి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి. గంగన్న మాజీ ఎంపీటీసీ,అబ్దుల్ అజీజ్ బండిమహేందర్, లోలం సాగర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ సార్ గారికి, వార్డ్ సభ్యులకు, వి.డి.సి సభ్యులకు, వి డి సి కేసర్ కుక్కల గంగారెడ్డి అంబేద్కర్ యువ సంఘం సభ్యులు అధికారులకు, గ్రామ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదములు అంబేద్కర్ యువజన సంఘం నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షుడు దామ భూమేష్ పాల్గొన్నారు

## భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు

### బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డీఎస్పీ ప్రభాకర్



వాయిస్ టుడే నర్సాపూర్: భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135 జయంతిఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న పటాన్చెరు డిఎస్పి రమణ. వాయిస్ టుడే నర్సాపూర్ ఈ సందర్భంగా డిఎస్పి రమణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బోరుపట్ల గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగిందని ఆయన తెలిపారు అంతేగాకుండా భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలు అనుగుణంగా యువత ముందుకు వచ్చి ఆదర్శం కృషి చేస్తేనే నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని ఆయన తెలిపారు బాబాసాహెబ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్క యువకుడు అందరూ ముందుకు వచ్చి నడవాలని డిఎస్పి రమణ తెలిపారు ఈ కార్యక్రమంలో జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి హత్నూర ఎస్ఐ శ్రీధర్ రెడ్డి బోరుపట్ల సర్పంచ్ గంగిరెడ్డి మాజీ సర్పంచ్ కిష్టయ్య కోపరేట్ సొసైటీ చైర్మన్ దుర్గారెడ్డి ఉప సర్పంచ్ పొట్ల చెరువు కృష్ణ మాజీ ఉపసర్పంచ్ అంజా గౌడ్ మాజీ ఉప సర్పంచ్ విట్టల్ నాయకులు యువత గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ ప్రపంచ మేధావి అంబేద్కర్

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

### భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ ఘనంగా జయంతి వేడుకలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 14: నిర్మల్ జిల్లా కేంద్రంలో మినీ ట్యాంక్ బండ్ వద్ద బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మరియు నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ అప్పల గణేష్ చక్రవర్తి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని. పలువురు నాయకులు పంచశీల జెండాను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు వివక్షకు గురవుతున్న కాలంలో, సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఆయన అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు. చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొని, ఉన్నత విద్యను అభ్యసించి, దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని ప్రశంసించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం జయంతి వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కలెక్టర్ అధికారులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, శ్రీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి దయానంద్, సీపీఓ జీవరత్నం, డి ఈ ఓ భోజన్న, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గౌరారంలో అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ లోకినేని హనుమంత్ రావు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 : కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలో గౌరారం గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ లోకినేని హనుమంత్ రావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అనసూయ శంకర్, ఉప సర్పంచ్ హనుమాన్లు తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు పేర్కొన్నారు.



## 135వ జయంతి సందర్భంగా ఘనంగా డాక్టర్ బీహార్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల, ఏప్రిల్ 14 : జడ్చర్ల మున్సిపాలిటీలోని కావేరమ్మపేట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు మార్గదర్శకమని తెలిపారు.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుంచి డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

### ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య



మహబూబ్నగర్ జిల్లా ఏప్రిల్ 14 (వాయిస్ టుడే) : జడ్చర్ల బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్య సంవత్సరానికి సంబంధించి ప్రధమ సంవత్సరం డిగ్రీ ప్రవేశాల కోసం దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి సుకన్య తెలిపారు. కళాశాల లో పీ హెచ్ డి, నెట్, సెట్ అర్హతలతో పాటు విశేష అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నారని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి అన్ని వసతులు మా కళాశాలలో ఉన్నాయని పేర్కొన్నారు. విశాలమైన తరగతి గదులు, అత్యాధునిక మైన కంప్యూటర్ ల్యాబ్ లు , వర్చువల్, డిజిటల్ క్లాస్ రూమ్స్, విశాలమైన క్రీడా మైదానం, పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ, ఆహ్లాదకరమైన వాతావరణం కలిగి ఉన్న ఏకైక బొటానికల్ గార్డెన్, ఇండోర్ స్టేడియం, డిజిటల్ గ్రంధాలయం ఉన్నట్లు పేర్కొన్నారు.

అదేవిధంగా విద్యార్థులకు అజీమ్ ప్రేమజి స్కాలర్ షిప్, స్కాలర్ షిప్ సదుపాయాలు ఉన్నట్లు పేర్కొన్నారు.ఇలాంటి అన్ని సౌకర్యాలతో ఉన్న బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు తప్పనిసరిగా మొదటి ప్రాధాన్యత మా కళాశాలను ఎంపిక చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి సుకన్య తెలిపారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న ఉదయ్ శంకర్ పాటిల్



వాయిస్ టుడే ఝరాసంగం ఏప్రిల్14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఝరాసంగం అంబేద్కర్ సంఘం ఆహ్వానం మేరకు నిర్వహించిన వేడుకల్లో ఉదయ్ శంకర్ పాటిల్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి భారతీయునికి సమాన హక్కులు కల్పించే మహత్తర గ్రంథమని అన్నారు. అయన ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం సాధించేందుకు అందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. ఎండి ఇస్మాయిల్. ఇస్రాహుల్ హక్. ఎండి. అమీర్. ఎండి అలీమ్.శంకర్. సిహెచ్ దత్తు. శివకుమార్. తుకారం. వెంకట్.సునీల్. ఎండి.సబిల్. తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

### మాదిగ జర్నలిస్టుల పోరం మండల అధ్యక్షుడు చిట్యాల సైదులు

మాడ్గులపల్లి 14 (వాయిస్ టుడే): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువత స్ఫూర్తిగా తీసుకుని నడుచుకోవాలని మాదిగ జర్నలిస్టుల పురం మండల అధ్యక్షుడు చిట్యాల సైదులు అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ఎంజేఫ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ పలాలను ద్వారా ప్రభుత్వాలు నడుచుకుంటున్నాయని ప్రతి ఒక్కరికి అంబేద్కర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరి రాజ్యాంగపలాలు అందేలా చూడాలని అన్నారు సమాజంలో వివక్షతలేని సమాజాన్ని కోరుకున్న అంబేద్కర్ నేటి పరిస్థితుల్లో ఏదో ఒకచోట వివక్షతలుకు జరుగుతున్నాయని ఇప్పటికే అంబేద్కర్ భావజాలాన్ని గ్రామ గ్రామాన్ని తీసుకెళ్లి అందరికి తెలియపరచిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ప్రపంచంలోనే అంబేద్కర్ను దేవుడుల పూజిస్తున్నారని ప్రతి ఒక్కరు రాజ్యాంగం గురించి తెలుసుకొని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ సమానత్వం అసమానతలు లేని సమాజం కోసం పరితపించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు అంబేద్కర్ కుటుంబాన్ని సైతం వదిలేసి జాతి కోసం భవిష్యత్ తరాలు ఇబ్బందులు పడుద్దనే ఉద్దేశంతోనే రాజ్యాంగాన్ని రాసి అందించరాని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ప్రభుత్వాలు నడుచుకుంటున్నాయని అన్నారు న్యాయశాఖ మంత్రిగా పనిచేసే వయోజన ఓటు హక్కు అందరికి ఉండేలా చేసిన ఘనుడు అంబేద్కర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎంజేఫ్ నియోజకవర్గ ఇన్చార్జ్ దర్శనం రాంబాబు మండలం సలహాదారు చిట్యాల సురేందర్ దర్శనం శ్రీను అమరారాపు తిరుమలేష్ శ్రీనివాస్ బొల్లికొండ సైదులు భరత్ జానయ్య తదితరులు పాల్గొన్నారు



## కొల్లూరు గ్రామ పంచాయతీ ఆవరణలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ఝరాసంగం ఏప్రిల్ 14 (వాయిస్ టుడే): ఝరాసంగం మండలం కొల్లూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్, చింతల్ గట్టు శివరాజ్ పాలకవర్గం. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు పాలకవర్గం, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, యువకులు, మహిళలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అందరూ కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రం, విగ్రహానికి పూలమాలలు అర్పించి ఆయన సేవలు, మహోన్నతిని స్మరించుకున్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

# రేవంత్ కంటే.. కేసీఆర్ పాలనే మేలు



రాయికల్ ( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని పద్మశాలి పంక్షన్ హాల్‌లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన సాధారణ ఎన్నికల్లో నేను విజయం సాధించినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని జరిగిన పరిణామాలు నన్ను నన్ను కొద్దిగా మానసిక శోభకు గురిచేసిన గత 20 మాసాల నుండి అంతర్గతంగా మన హక్కుల సాధన కొరకు పోరాటం చేశాను అని మున్సిపాలిటీ కూడా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే తరుణం ఉండేనాకు రాయికల్ కు వస్తే సొంత ఇంటికి వచ్చినట్టు ఉంటుంది

మున్సిపల్ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవానికి మంత్రి వచ్చినప్పుడు నూతన జిల్లా అధ్యక్షుడు కూడా వచ్చాడు కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నాం. అప్పుడు అందరం కూడా పార్టీ కొరకు కష్టపడ్డ వారికి గుర్తింపు ఇవ్వాలని అన్నారు రాయికల్ పట్టణానికి సంబంధించి 12 వార్డులకు నాలుగు వార్డ్ లు ఇచ్చారు. వాళ్లు కుట్రపూరితంగా 8 టికెట్లు తీసుకుంటే గెలిచింది ఒక్కటి ఇది సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం ఇట్టి తీర్పు అనేది రాయికల్ ప్రజాల తీర్పుకు నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

### ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చిన్న భిన్నం అయ్యింది

రాయికల్ లో కాంగ్రెస్ పార్టీ దిగజారడానికి కారణం ఎవరు అని అడుగుతున్నాను. నాలుగు దశాబ్దాలుగా పార్టీలో ఉన్న నన్ను పొమ్మనలేక పొగబెట్టారు. ప్రజా జీవితం జీవితకాలం కొనసాగేదే ,ఉన్న పార్టీ విడిచి అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి పోయే వాడు ఒకడుంటాడు కానీ మనం ప్రజాక్షేమం కొరకు ఒక ముందడుగు వేస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ నేతగా కేసీఆర్ గారు కృషి చేశారు. పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేశారు. గతంలో రైతు శిస్తు ఉండేది కానీ కేసీఆర్ వ్యవసాయం అభివృద్ధి చెందాలని ఎకరానికి పంటకు 5000 చొప్పున సంవత్సరానికి 10,000 ఇచ్చారూ ప్రభుత్వం వచ్చి నుండి ఒక రైతు బంధు ఇచ్చి మూడు ఎగ్గొట్టిండు రైతుకు ఒక ఆత్మ ధైర్యం నింపిన వ్యక్తి కేసీఆర్ పంటల బీమా పథకం అమలు చేస్తానని చెప్పి ఇంతవరకు పంట బీమా పథకం ఊసు లేదు మూడు సంవత్సరాలలో వంట నష్టపోయిన వారికి పంట నష్టం ఇచ్చిన దాఖలాలు లేవు. కేసీఆర్ కంటే మెరుగు అయిన పాలన కావలనీ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు కానీ ఇప్పుడు వీళ్ళకంటే కేసీఆర్ నయం అని జనాలు అంటున్నారు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తా అన్నారు ఎం అయింది తులం బంగారం అన్నారు. కేసీఆర్ ఉండగా కేసీఆర్ కిట్టు ఇచ్చిండు ఇప్పుడు కేసీఆర్ కిట్టు ఎం అయింది అని అన్నారు. రైతుబంధు 15,000 ఇస్తామని అసలుకే మోక్షం లేదు 3 పంటల రైతుబంధు ఇవ్వలేదు అని అన్నారు. కేసీఆర్ ప్రతి గ్రామంలో వైకుంఠ దామలు కటారు. పల్లె ప్రకృతి వానలు ప్రతి ఊర్లో చెట్లు పెట్టారు కేసీఆర్. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్ కేసీఆర్ ఇచ్చాడు. ఆ ట్రాక్టర్ ద్వారా ప్రతి రోజు ఇంటి ఇంటికి చెత్త సేకరిస్తుంది. ప్రభుత్వం ఏర్పడిన అప్పటి నుండి గ్రామ అభివృద్ధికి మీరు ఒక రూపాయి ఇచ్చారా.. సర్పంచుల హక్కులను కొల్లగొడుతున్నారు వారి డిజిటల్ కీ వారికి ముందు ఇప్పించండి అసలు సర్పంచులకు ఎం చేస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి ఉడుము లెక్క సొచ్చిండు రావడంతోనే గీత గీసుకున్నాడు ఎవరిని ఎలా తొక్కాలి ఒక్కొక్క మెట్టు ఎట్లా ఎక్కాలి అని లక్ష్యంగా పెట్టుకున్నాడు.

### రాహుల్ గాంధీని కూడా కథం చేసిండు

రాహుల్ గాంధీ పాదయాత్ర చేసి కర్నాటక తెలంగాణలో అధికారం తీసుకువస్తే ఈ రెండు రాష్ట్రాలు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి కాకుండా చేశాయి. కర్ణాటక తెలంగాణలో ఆశించిన ఫలితాలు వస్తే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితుండే నా భవిష్యత్తు మీ చేతిలో ఉంది నాకు అండగా నిలబడండి ఆశీర్వదించండి భవిష్యత్ ప్రయాణం కలిసి కొనసాగుదాం.. ప్రజలకు పిలుపునిచ్చారు.



## కళ్యాణ లక్ష్మీ.షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్

ఝరాసంగం ఏప్రిల్14 : కోహిర్ పట్టణంలోని భారత్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కోహిర్ మండల మరియు పట్టణ కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, మాజీ మంత్రివర్యులు, జహీరాబాద్ ఇంచార్జ్ డా. ఏ. చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడిన వారు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనాలు చేకూరుస్తోందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు అండగా ఉండాలని, అభివృద్ధి పథంలో రాష్ట్రం ముందుకు సాగుతోంది అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, జహీరాబాద్ మునిసిపల్ చైర్మన్ యూనుస్, కోహిర్ మునిసిపల్ చైర్మన్ అశోక్ కుమార్, వైస్ చైర్మన్ హన్నాన్ జావీద్, పట్టణ అధ్యక్షుడు శంషీర్ అలీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్షద్ అలీ, కోహిర్ మునిసిపల్ కౌన్సిలర్లు, మండల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సమానత్వ సమాజం కోసం అంబేద్కర్ ఆశయాలే మార్గదర్శకం: సర్పంచ్ ఉప్పు లక్ష్మీ

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్-14 వాయిస్ టుడే : అంబేద్కర్ ఆశయాలే సమాజ అభివృద్ధికి మార్గం అని సర్పంచ్ ఉప్పు లక్ష్మీ అన్నారు.మండలంలోని మంచరామి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పు లక్ష్మీ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమాజ అభివృద్ధికి మార్గదర్శకమని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోతన్ పక్వాడ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ సుమలత జీవన్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.14 ఏప్రిల్: జగిత్యాల జిల్లా మెటుపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమం జరిగింది. ముఖ్య కార్యక్రమంగా స్థానిక ఆహార పదార్థాలు మరియు చిరు ధాన్యలతో ఆరోగ్యకరమైన వంటకాల ప్రదర్శన జరిగింది. సూపర్వైజర్ హేమలత అంగన్వాడి టీచర్ భూదేవి చిరు ధాన్యల వంటకాల తయారీ విధానాన్ని వివరించారు. ప్రతి వంటకం పోషక విలువలు సమతుల ఆహారం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి వంటకం పోషక విలువలు సమతుల ఆహారం ప్రాముఖ్యతను వివరించారు. చిరుధాన్యలతో చేసిన వంటకాలు ఇంట్లో క్రమం తప్పకుండా తయారు చేసుకోవాలి అని చెప్పారు. గ్రామస్తులందరూ అంగన్వాడి మొక్క సేవలను సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి పిల్లల హాజరు శాతం పెంచాలని కానీ సర్పంచ్ సుమలత జీవన్ రెడ్డి చెప్పారు.ఈ సమావేశంలో సర్పంచ్ సుమలత జీవన్ రెడ్డి, ఉప సర్పంచ్ పిల్లి చిన్న మల్లేష్,కార్యదర్శి ఆసిఫ్ వార్డ్ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల భద్రత కోసం షాపుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి : ఎస్సై చంద్రకుమార్



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఏప్రిల్-14 వాయిస్ టుడే : స్వర్ణకారులు తమ షాపుల్లో విధిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో మంగళవారం జిల్లా స్వర్ణకారుల సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రికవరీ కేసులపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, స్వర్ణకారులు బంగారు ఆభరణాల తయారీ, ఇతరత్రా లావాదేవీలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఇందుకోసం రిజిస్టర్లు మైంటైన్ చేయాలని సూచించారు. వివాదాస్పద వ్యక్తులు వచ్చిన సందర్భాల్లో గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. లావాదేవీలకు వచ్చేవారి ఆధార్ కార్డులను కూడా పరిశీలించాలన్నారు. అవసరమైతే జిరాక్స్ కాపీలను స్వీకరించాలని చెప్పారు. అపరిచిత వ్యక్తులతో లావాదేవీలు జరుపవద్దని స్పష్టం చేశారు. వారి కుటుంబ నేపథ్యాన్ని కూడా గమనించాలన్నారు. పెద్ద మొత్తంలో బంగారం తీసుకోవచ్చు వారిని ప్రధానంగా గమనించాలని ఎస్సై తెలిపారు. గతంలో పోలిస్తే రికవరీ కేసులు తగ్గాయని ఆయన అన్నారు. రికవరీల విషయంలో అకారణంగా పోలీసులు వేధింపులు జరపరని స్పష్టం చేశారు. స్వర్ణకారులు ఎప్పటికప్పుడు తమకు అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి రామోజీ రాజు కోశాధికారికనపర్తి భాస్కర్ గౌరవ అధ్యక్షుడు వెంకట నరసయ్య ముఖ్యసలహాదారులు కందుకూరి ప్రకాష్ రావు పెద్దన్న, జిల్లా మండల నాయకులు పోలాస సత్యనారాయణ ఈశ్వర చారి రామ్మూర్తి, కట్ట నగేశ్ రాజమౌళి, శ్రీధర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు..



## డీజే సౌండ్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పాల్వంచ ఏప్రిల్ 14 (వాయిస్ టుడే ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ అంబేద్కర్ సెంటర్ వద్ద డిజె సౌండ్స్ యూనియన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు కొల్లూరి కార్తీక్ చౌదరి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేవని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు కార్తీక్ చౌదరి, మాలోత్ బాబురావు నాయక్,భూక్య వెంకటేష్ నాయక్,గుగులోతు రాజు నాయక్ ,గూగులోత్ కలీందర్ నాయక్,గూడూరు రవి, అల్లి సాయికిరణ్, జక్కుల కళ్యాణ్, తేజావత్ శివ నాయక్,నాగరాజు, ఆర్య బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ చౌరస్తా లో (“అరైవ్ అలైవ్) - రోడ్డు భద్రత”అవగాహన

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా లో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రతా వారోత్సవాల సదస్సును నిర్వహించారు. ఇట్టి సందర్భంగా పురపాలక సంఘం కమిషనర్ కీర్తి నాగరాజ్ మాట్లాడుతు.పెరుగుతున్న రహదారి ప్రమాదాలను అరికట్టడానికి వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మరియు అతి వేగాన్ని నియంత్రించుకోవాలని తెలిపారు. ఎస్సై సుదీర్ బాబు మాట్లాడుతు.. రోడ్డు భద్రత మనందరి బాధ్యత' అనే నినాదంతో ప్రజలల్లో మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని రహదారి నిబంధనలు పాటిద్దాం - సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని అన్నారు. అనంతరం రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్, మున్సిపల్ కమీషనర్ కీర్తి నాగరాజు, ఆర్ ఐ దేవదాస్ పద్మయ్య,అంబేద్కర్ సంఘం నాయకులు గుట్టం రత్నాకర్,మారంపల్లి సాయికుమార్ ,పుర్రె శ్రీనివాస్,లింగంపల్లి రాజేష్,బాపురపు నర్సయ్య,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మనాటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు అల్లె పురుషోత్తం, కలమడుగు రమేష్, అజ్జు,కౌన్సిలర్ కల్లెడ ధర్మపురి,భూక్యా రాకేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

### ఝురాసంగం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. హనుమంతరావు పాటిల్

ఝురాసంగం. ఏప్రిల్. 14: జహీరాబాద్ పట్టణంలో. ౹ాం కన్వెన్షన్ వస్తాపూర్ మంగళవారం రోజున కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్. చెక్కుల పంపిణీ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు. సురేష్ షెట్కర్. ఆధ్వరంలో జరిగిన ఝురాసంగం. గ్రామానికి కళ్యాణ లక్ష్మి. షాదీ ముబారక్ లబ్ధిదారులను చెక్కులు పంపిణీ చేస్తున్న ఝురాసంగం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావుపాటిల్. ఉదయ్ శంకర్ పాటిల్. ఎండి ఇస్మాయిల్. ఇస్రాహుల్ హక్ . సిహెచ్ దత్తు. కక్కర్వాడ. శ్రీకాంత్ రెడ్డి. ఎండి సత్తార్ సాబ్. తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలి

### ధర్నాకు మద్దతు తెలిపిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా

ఇందూరు: విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాల్సిందేనని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ చేపట్టిన ధర్నాకు మంగళవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉద్యోగులు కొత్త డిమాండ్లను ఏమి అడగడం లేదని పాత వాటిని అమలుపరచడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రధానంగా విద్యార్హతను బట్టి ప్రమోషన్లు కల్పించాలన్నారు. అలాగే రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకే సంస్థ ఒకే రూల్ ఉండే విధంగా చూడాలన్నారు. పని దినాలను తగ్గించి న్యాయం చేయాలన్నారు. గత ఏడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ధర్నా చేస్తున్నా...ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ఉద్యోగులకు మద్దతుగా తన వంతుగా లేఖను అందజేస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, విద్యుత్ శాఖామంత్రి బట్టి విక్రమార్క కు వచ్చే మూడు రోజుల్లో లేఖను అందజేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ ప్రతినిధులు గంగాధ ర్ రవి షాదుల్లా సతీష్, బిజెపి కార్పొరేటర్లు జగదీష్ కులకర్ణి, మఠం పవన్, కల్పే అర్చనా చిరంజీవి, ఇప్పకాయల సుమిత్ర కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన న్యాయవాదులు

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్-14 వాయిస్ టుడే : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూట ముప్పై ఐదవ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు వొడ్నాల రవీందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆవుల శివ కృష్ణ, న్యాయవాదులు కోడం అజయ్, బోయిని భూమయ్య, పెగడ శ్యాం సుందర్, వడ్లకొండ రవి కిరణ్, రుద్రారపు నర్సయ్య, గుడ్ల వెంకటేష్, క్యాదాసి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

